# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 232, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 05 - నవంబర్ - 2024


## లోయలో పడిపోయిన బస్సు..
# 30 మంది మృతి..!!



ఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. 35 నుంచి 40 మంది ప్రయాణికులతో వెళుతున్న బస్సు అల్మోరా జిల్లా మార్చులాలో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 36 మంది చనిపోయినట్లు తెలుస్తోంది.మరో ఐదుగురి జాడ దొరకలేదు. ప్రమాదం జరిగిన తీరును అల్మోరా జిల్లా విపత్తు నిర్వహణాధికారి వినీత్ పాల్ వివరించారు.

## కెనడాలో హిందువులపై దాడి..ఏం జరుగుతోంది..?



హిందు సభ ఆలయంపై ఖలీస్తానీయులు దాడిచేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది

ఆలయాలకు అదనంగా భద్రత కల్పించాలని పలుమార్లు కెనడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు భారత్

## గెలుపెవరిది - సర్వేలు తేల్చిందేంటి..!!



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. మరి కొద్ది గంటల్లో పోలింగ్ ప్రారంభం కానుంది. అమెరికాలోని దాదాపు 25 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు ద్వారా నూతన అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. ఇప్పటికే దాదాపు 8 కోట్ల మంది తమ ఓటు వినియోగించు కున్నారు. ఇక, చివరి నిమిషం వరకు స్వింగ్ రాష్ట్రాల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మిగతా 2లో..



వివరాలు 2లో..

## మీరు నిశ్చలంగా ఉంటానంటే..
# నేనే హోంశాఖ తీసుకోవాల్సి వస్తుంది

మంత్రి వంగలపూడి అనితపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

- నేను హోంశాఖను తీసుకున్నానంటే... పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన
- పిఠాపురం సభకు హాజరు
- పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం
- బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన
- పరిస్థితి చేయి దాటితే తాను హోం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ పిఠాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న దారుణమైన పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## సర్వేకు ముందు కీలక పరిణామం..
# రేవంత్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేటీ



హైదరాబాద్ :: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణ య్యతో? పాటు పలువురు బీసీ సంఘం నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

## కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన బాలుడు.. పొట్టలో 56 వస్తువులు

బ్లేడ్లు, మొలలు, బ్యాటరీలను వెలికి తీసిన వైద్యులు

ఆపరేషన్ చేసినా దక్కని బాలుడి ప్రాణాలు

ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో ఘటన



ఢిల్లీ : కడుపు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన బాలుడిని పరీక్షించిన వైద్యులు నివ్వెరపోయారు. స్కానింగ్ లో ఆ బాలుడి పొట్టలో పెద్ద సంఖ్యలో ఇనుప వస్తువులు మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాలకు గొప్ప వరాలు ఇస్తున్న మోడీ.. లిస్ట్ లో ఏమేం ఉన్నాయంటే?



- ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది
- పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది
- దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం

## విద్యుత్ స్కామ్..
# కేసీఆర్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

కొనుగోలులో ఏ మేరకు అవకతవకలు జరిగాయి..? బాధ్యులు ఎవరు..?

తాజాగా విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై చేపట్టిన విచారణ మాత్రం పూర్తయింది

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందంలో చోటుచేసుకున్న తప్పిదాలు ఏంటి.?

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవకతవకలు జరిగినట్లుగా కమిషన్ నిర్ధారించింది

దాంతో ప్రభుత్వ ఖజానాపై భారీగా భారం పడిందని నివేదికలో వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఇక అధికారం చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో పాలన సాగిస్తోంది. అటు పాలనలో బిజీ ఉంటూనే.. ఇటు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.


## “ఫిక్స్” చేసిన పవన్, ఆ వ్యాఖ్యల వెనుక- లెక్క పక్కా..!!




2లో

- అంతర్గతంగా చెప్పాల్సిన అంశాలు ఇలా ఓపెన్ గా చెప్పటం వెనుక పవన్ భారీ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది
- డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు సరిగా లేవనే విధంగా వ్యాఖ్యలు
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పైన విపక్షాలు పవన్ ను టార్గెట్ చేస్తున్నాయి

## డేంజర్ బెల్స్.. ఢిల్లీలో 400 మార్క్‌ను దాటిన గాలి నాణ్యత



- కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుండటంతో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోతోంది
- నగరంలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 మార్క్‌ను దాటేసింది
- పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుండటంతో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోతోంది.

## గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుంది..
# మంత్రి సీతక్క హాట్ కామెంట్స్



2లో

- సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవనంలో గిరిజన సంక్షేమంపై సమీక్షా సమావేశం
- గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల కోసం హెల్త్ మానిటరింగ్ యాప్‌ను ప్రారంభించారు
- తాను ఏ శాఖలో ఉన్నా మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందని అన్నారు

## హైదరాబాద్ తో పోటీగా విశాఖ...
# బాబు మాస్టర్ ప్లాన్!

- ఏపీకి తొలి సీఎం గా అయిన నాటి నుంచి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు
- భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్రా సహా విశాఖ దశను మార్చే గేం చేంజర్
- సర్వీస్ సెక్టార్ గా ఉన్న ఐటీ పరిశ్రమలను విశాఖలో అభివృద్ధి చేయాలని చూస్తున్నారు
- పారిశ్రామికవేత్త జీఎమ్మార్ సంస్థలను కూడా ఆదర్శంగా తీసుకుని విశాఖను నంబర్ వన్ గా చేయాలని కోరారు



విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా చేయాలి అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. ఆయన ఆ దిశగా విభజన ఏపీకి తొలి సీఎం గా అయిన నాటి నుంచి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు.

## లోయలో పడిపోయిన బస్సు.. 30 మంది మృతి..!!

మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు 20 మృతదేహాలు వెలికి తీసినట్లు వినీత్ పాల్ చెప్పారు. చాలామందికి తీవ్రగాయాలయ్యాయని వెల్లడించారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతంలో స్థానిక గ్రామస్తులు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఇంకా బస్సు కిందే నలిగిన కొందరిని రక్షించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గర్వాల్ జిల్లాలోని నైని దండా నుంచి నైనితాల్ జిల్లాలోని రాంనగర్‌కు వెళుతుండగా సోమవారం ఉదయం 7 గంటలకు సరాద్ బెండ్ ప్రాంతానికి చేరుకోగానే బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ప్రమాదం జరిగిందన్న సమాచారం అందడంతో ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు, మెడికల్ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. బస్సు లోయలోకి పడిపోగానే అందులోని కొందరు ప్రయాణికులు బస్సు పైకి ఎక్కి ప్రాణాలను దక్కించుకున్నారు. ఆ ప్రయాణికులే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే బస్సులో ఏదైనా సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రమాదం జరిగిందా లేద మానవ తప్పిదమేనా అనేదానిపై విచారణ జరుగుతోంది. ఇదిలా ఉంటే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.

## కెనడాలో హిందువులపై దాడి..ఏం జరుగుతోంది..?

ఢిల్లీ : :కెనడాలో పరిస్థితులు చేదాటిపోతున్నాయి. భారత్ కెనడా దేశాల మధ్య ఇప్పటికే విబేధాలు తారా స్థాయికి చేరిన నేపథ్యంలో తాజాగా హిందువులపై హిందూ ఆలయంపై దాడులతో అది అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. కెనడా బ్రాంప్టన్‌లోని హిందు సభ ఆలయంపై ఖలీస్తానీయులు దాడిచేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. హిందువులపై హిందూ దేవాలయంపై దాడిని కెనడా ప్రధానితో సహా అక్కడి ఎంపీలు ఖండించారు. ఇదిలా ఉంటే భారత ప్రభుత్వం కూడా ఈ ఘటనను ఖండించింది. హిందూ ఆలయాలకు అదనంగా భద్రత కల్పించాలని పలుమార్లు కెనడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు భారత్ పేర్కొంది. అయినప్పటికీ ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం నిజంగా దురదృష్టకరమని పేర్కొంది. కెనడాలో ప్రతిపక్షనేత పొయిలీవర్ ఘటనను ఖండిస్తూ ఎవరికి నచ్చిన మతాన్ని వారు పాటించే హక్కు ఉందని గుర్తుచేశారు. బ్రాంప్టన్‌లోని హిందూ సభ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న హిందువులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన ఎక్స్ ద్వారా తెలిపారు. ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఈ అంశానికి ముంగిపు పలుకుతామని వెల్లడించారు. కెనడాలో ప్రస్తుత పరిస్థితి సురక్షితంగా లేదని టొరంటో ఎంపీ కెవిన్ వాంగ్ అన్నారు. వేర్పాటువాదులకు కెనడా సురక్షిత స్థానంగా మారిందని ఆరోపించారు. కెనడాలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని చెప్పిన కెవిన్.. ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైందని అన్నారు. కెనడాలో నివసిస్తున్న క్రైస్తవులు, జ్యూయిష్‌లను సంరక్షించడంలో ఎలాగైతే జస్టిన్ ట్రూడో ప్రభుత్వం విఫలమైందో ఇప్పుడు హిందువులకు కూడా రక్షణ కల్పించడంలో ఫెయిల్ అయ్యిందని మండిపడ్డారు. ఇక కెనడాలో రెడ్ లైన్‌ను ఖలిస్తానీ వేర్పాటువాదులు దాటేశారని, ఇందుకు తాజాగా హిందువులపై జరిగిన దాడే నిదర్శనమని మరో ఎంపీ చంద్ర ఆర్య మండిపడ్డారు. ఇదిలా ఉంటే మరో నాన్ ప్రాఫిట్ సంస్థ అయిన హిందూ కెనడియన్ ఫౌండేషన్ ఓ వీడియోను తన సోషల్ హ్యాండిల్‌లో పోస్టు చేసింది. హిందూ ఆలయం వద్ద మహిళలు పిల్లలపై ఖలిస్తానీయులు నిర్లక్ష్యింగా దాడులు చేస్తున్న వీడియోను పోస్టు చేసింది. దాడుల సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ ఎవరినీ అరెస్టు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పుకొచ్చింది.

## గెలుపెవరిది - సర్వేలు తేల్చిందేంటి..!!

మొదటి పేజి తరువాయి

ట్రంప్, కమలా చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. సర్వే సంస్థలు గెలుపు పన తమ అంచనాలను వెల్లడిస్తున్నాయి.

రేపే పోలింగ్ :- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్ కు సర్వం సిద్దమైంది. అధ్యక్ష పీఠం కోసం డొనాల్డ్ ట్రంప్, కమల హ్యారిస్ పోటీలో ఉన్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు రెండు నెలల కాలంగా ఇద్దరు నేతలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజుతో ప్రచారం ముగియనుంది. ఇప్పటికే ఈ ఇద్దరిలో గెలుపు అవకాశాల పైన పలు సర్వే సంస్థలు తమ అంచనాలు వెల్లడించాయి. ఈ నివేదికలను పరిశీలిస్తే ఇరువురి మధ్య హోరాహోరీ పోరు తప్పదని తేలింది. ఈ ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా స్వింగ్ స్టేట్స్ కీలకం కానున్నాయి. అక్కడా ఇద్దరి మధ్య నువ్వా నేనా అన్నట్లుగానే పోటీ ఉన్నట్లు స్పష్టం అవుతోంది.

సర్వే సంస్థల అంచనాలు :- ది న్యూయార్క్ టైమ్స్-సైనా ఒపీనియన్ పోల్స్ అక్టోబర్ 24 నుంచి నవంబర్ 2 వరకు నిర్వహించారు. అందులో విస్కాన్సిన్, నార్త్ కరోలినా, నెవెడాలో కమలకు మద్దతు ఉన్నట్లుగా తేల్చారు. అదే వింగా అరిజోనాలో ట్రంప్‌వైపు ఓట్లరు మొగ్గచూపుతున్నట్లు సర్వే లెక్కలు స్పష్ట చేస్తున్నాయి. కాగా, ఆసక్తి కరంగా అలాగే పెన్సిల్వేయా, జార్జియా, మిషిగన్‌లో ఇరువురు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ నుంచి ట్రంప్, డెమోక్రాట్ అభ్యర్థి కమల మధ్య ఉన్నప్పటికీ.. మరి కొంత మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్, కార్నెల్ వేస్ట్‌లు ఇండిపెండెంట్స్‌గా బరిలో ఉంటే.. లిబర్టేరియన్ పార్టీ నుంచి చేజ్ ఓలివర్, గ్రీన్‌పార్టీ నుంచి జిల్ స్టీన్ పోటీలో ఉన్నారు.

స్వింగ్ రాష్ట్రాల్లో :- ప్రచారంలో ట్రంప్, కమల మధ్య మాటల యుద్దం తారా స్థాయికి చేరింది. పలు అంశాల పైన ఒకరిని మరొకరు టార్గెట్ చేస్తున్నారు. ఎలక్టొరల్ కాలేజీలో అత్యధిక ఎలక్టోర్స్ కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన పెన్సిల్వేనియాలో తాజా ర్యాలీలో ట్రంప్ చేసిన చేసిన కామెంట్స్ కమలాకు వరంగా మారాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ప్యూర్టోరికన్లు ఆగ్రహంగా ఉన్నారు. దీనిని సొమ్ము చేసుకోవడానికి హారిస్ యత్నిస్తున్నారు. తాజాగా బయటకు వచ్చిన మరో ఒపీనియన్ పోల్‌లో హారిస్‌కు అమెరికన్ల మద్దతు 44 శాతం నుండి 43 శాతానికి తగ్గినట్లు వెల్లడించింది. దీంతో ఈ సారి ఎన్నికల ఫలితాన్ని జార్జియా, మిచిగాన్ వంటి ఏడు స్వింగ్ రాష్ట్రాల పైనే ఆధారపడినట్లు స్పష్టం అవుతోంది. ఇక, ప్రవాస భారతీయుల ఓటింగ్ సైతం కీలకంగా మారుతోంది. దీంతో, రేపు జరిగే పోలింగ్ పైన ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తోంది.


## సర్వేకు ముందు కీలక పరిణామం..
## రేవంత్ రెడ్డితో ఆర్.కృష్ణయ్య భేట

మొదటి పేజి తరువాయి

సోమవారం సచివాలయంలో సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ఆలోచన పట్ల రేవంత్ రెడ్డికి ఆర్. కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు ఫిషర్ మెన్ కమిషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ సంఘం నేతలు ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు కలిసి సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలని సీఎం సూచించారు.

## డేంజర్ బెల్స్..
## ఢిల్లీలో 400 మార్క్‌ను దాటిన గాలి నాణ్యత

మొదటి పేజి తరువాయి




సోమవారం రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత అధ్వానస్థితికి చేరింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 మార్క్‌ను దాటేసింది. ఏక్యూఐ 400 దాటితే అది ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఆనంద్ విహార్‌లో 433, వజీర్‌పూర్‌లో 414, జహంగీర్‌పురిలో 413, రోహిణి ప్రాంతంలో 409, పంజాబీ బాగ్‌లో 404గా గాలి నాణ్యత నమోదైంది. పలు ప్రాంతాల్లో 400 కంటే ఎక్కువ స్థాయిల్లో ఏక్యూఐ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఆగ్రా, నోయిడాతోపాటు ఢిల్లీ ఎన్సీఆర్‌లో దట్టంగా పొగ కమ్ముకున్నది. కాలుష్యం ధాటికి తాజ్‌మహల్ కనిపించకుండా పోయింది. గత 10 నుంచి 12 రోజుల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇక యమునా నది నురగలు కక్కుతున్నది. పెద్దమొత్తంలో నురగ నదిపై ప్రవహిస్తున్నది. కాగా రానున్న మూడు రోజుల్లో రాజధాని పొగ మంచు కమ్మేసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. గాలి వేగం గంటకు 10 కిమీ కంటే తక్కువగా ఉంటుందని.. ఇది పరిస్థితిని మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని హెచ్చరించింది. కాగా, దేశ రాజధానిలో దీపావళి రాత్రి అధిక స్థాయిలో వాయు కాలుష్యం నమోదైంది. పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి. ఏక్యూఐ 507 పాయింట్లకు చేరితే ప్రమాదకర స్థాయి కాలుష్యంగా పరిగణిస్తారు. ఈ గాలి పీల్చితే ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు గాలి కాలుష్యానికి తోడు ఢిల్లీ అంతటా దట్టమైన పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషవాయువును పీల్చుకుంటున్న ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

# మీరు నిశ్చలంగా ఉంటానంటే..
# నేనే హోంశాఖ తీసుకోవాల్సి వస్తుంది

మొదటి పేజి తరువాయి



పవన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదు. పోలీసులకు ఎన్నిసార్లు చెప్పాలి..? అత్యాచారాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి. హోంమంత్రి వంగలపూడి అనిత కూడా ఇటీవల జరుగుతున్న ఘటనలపై బాధ్యత వహించాలి'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని. అటవీశాఖ మంత్రిని. పర్యావరణ శాఖ మంత్రిని. అదే నేను హోంశాఖ మంత్రిని అయితే పరిస్థితులు వేరేగా ఉంటాయి. నేను ఆ బాధ్యతలు తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయి. నేతలు ఇలానే ఏమీ చేయకుండా నిశ్చలంగా ఉంటే హోంమంత్రి బాధ్యతలు కూడా నేనే తీసుకుంటా'అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

నిందితులను అరెస్ట్ చేసేందుకు కులం అడ్డొస్తోందా? :- రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతి భద్రతలు, నేరాలు, ఘోరాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యాచారాలకు పాల్పడిన కేసుల్లో నిందితుల్ని అరెస్ట్ చేయడంలో కులం అడ్డొస్తోందా ? నేరానికి పాల్పడిన వ్యక్తులను కులం చూసి వదిలేయాలని ఏ చట్టం చెబుతోంది ? అంటూ సీరియస్‌గా ప్రశ్నించారు. దారుణమైన ఘటనల్లో నిందితులుగా తమ బంధువులున్నా సరే.. వాళ్లని మడతపెట్టి కొట్టాలని సూచించారు. నేరం చేసిన వారు బయట తిరుగుతుంటే.. పోలీసు అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎస్పీలు, అధికారులు..రాష్ట్రంలో శాంతి భద్రతలు ముఖ్యమన్న విషయం గుర్తుంచుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

వంగలపూడి అనిత బాధ్యత వహించాలి :- రాష్ట్రంలో జరుగుతున్న దారుణమైన ఘటనలపై హోంమంత్రి వంగలపూడి అనిత బాధ్యత వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. హోంశాఖను తాను తీసుకుని ఉంటే పరిస్థితులు వేరుగా ఉండేవని అన్నారు. తాను అటవీశాఖ, పర్యావరణశాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రిని అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నొక్కివక్కానించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటన స్వేచ్ఛ అంటున్నారని...అధికారంలో ఉన్నాం కాబట్టే సైలెంట్‌గా ఉంటున్నామని, లేదంటే తామేంటో చూపించేవారమంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిందితులను వెనకేసుకు రావొద్దు :- కూటమి ప్రభుత్వం ప్రతీకార ప్రభుత్వం కాదు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ...అలాగని చేతకాని ప్రభుత్వం కూడా కాదని మండిపడ్డారు. తామెవ్వరినీ వెనకేసుకు రావడం లేదని, పోలీసులు, అధికారులు కూడా నిందితుల్ని వెనకేసుకు రాకుండా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. నేతలు ఇలానే ఏమీ చేయకుండా నిశ్చలంగా ఉంటే హోంమంత్రి బాధ్యతలు కూడా నేనే తీసుకుంటా'అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇంకా స్పందించని హోంమంత్రి :- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు మీడియా సైతం ఈ వ్యాఖ్యలపై ప్రత్యేక దృష్టి సారించి మరీ ప్రచారం చేస్తోంది. మరి హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఈ వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..ఇతర నాయకులు ఈ వ్యాఖ్యలపై స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పోలీసుల తీరు అర్థం కావడం లేదు

వైసీపీ హయాంలో 30 వేల మంది ఆడపిల్లలు అదృశ్యమయితే నాడు వైఎస్ జగన్ పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. గత ప్రభుత్వ తప్పిదాలు ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయని విరుచుకుపడ్డారు. అప్పుడు జరిగిన నేరాలు....అలసత్వం ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని పదే పదే చెప్పినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. ధర్మబద్ధంగా చేయాలని చెబుతుంటే... ఆలోచిం చకుండా వ్యవహరి స్తున్నారన్నారు. పోలీసులు ఎందుకు ఇలా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు. ఒక్కర్ని అరెస్ట్ చే యాలంటే కులం సమస్యగా చూస్తారా? మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేసి చంపేస్తే కులాన్ని వెన కేసుకొస్తారా?' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

### కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన బాలుడు.. పొట్టలో 56 వస్తువులు

మొదటి పేజి తరువాయి

కనిపించడమే దానికి కారణం. వెంటనే ఆపరేషన్ చేసి కడుపులోని వస్తువులన్నీ బయటకు తీశారు. అయితే, వైద్యులు ఎంతగా కృషి చేసినా ఆ బాలుడి ప్రాణాలను మాత్రం నిలబెట్ట లేకపోయారు. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో చోటుచేసుకుంది ఘటన. హత్రాస్ కు చెందిన పదిహేనేండ్ల బాలుడు ఆదిత్య స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. కొంతకాలంగా ఆ కుర్రాడు కడుపునొప్పితో బాధపడుతున్నాడు. రోజు రోజుకూ నొప్పి తీవ్రం కావడంతో పాటు శ్వాస ఆడకపోవడంతో తల్లి_దండ్రులు ఆదిత్యను ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు స్కానింగ్ చేసి చూడగా అతని పొట్టలో వివిధ వస్తువులు కనిపించాయి. వెంటనే ఆపరేషన్ చేసి కడుపులో నుంచి ఏకంగా 56 వస్తువులను వెలికి తీశారు. వాటిలో బ్యాటరీలు, బ్లేడ్, మొలలు, గోర్లతో పాటు చిన్న చిన్న ఇనుప వస్తువులు ఉన్నాయి. ఇవన్నీ ఆదిత్య నోటితో మింగాడని వైద్యులు భావిస్తున్నారు. అయితే, ఆదిత్య గొంతుకు కానీ, ప్రేగులకు కానీ ఎలాంటి గాయం కాకపోవడంపై వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆదిత్యను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని వైద్యులు తెలిపారు. ఈ నెల 27 న ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ ఆసుపత్రిలో ఆదిత్యకు ఆపరేషన్ చేయగా.. ఆ మరుసటి రోజు ఆదిత్య చనిపోయాడని తల్లిదండ్రులు వివరించారు.

# విద్యుత్ స్కామ్.. కేసీఆర్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే పలు కీలక అంశాలపై విచారణ సాగుతోంది. చాలా వరకు విచారణలు చివరి దశకు చేరుకోగా.. తాజాగా విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై చేపట్టిన విచారణ మాత్రం పూర్తయింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అవకతవకలను నిర్ధారించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను నియమించింది. హైకోర్టు మాజీ జడ్జి ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో ముందుగా ఈ కమిషన్ ఏర్పాటైంది. కొన్ని కారణాలతో విచారణ తుది దశకు చేరుకున్న తరువాత నరసింహారెడ్డిని మార్చారు. ఆ తరువాత సుప్రీంకోర్టు మాజీ జడ్జి లోకూర్‌ను కమిషన్ చైర్మన్‌గా నియమించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందంలో చోటుచేసుకున్న తప్పిదాలు ఏంటి? 2000 మెగావాట్ల కోసం కారిడార్‌ను బుక్ చేసుకొని, ఆ మేరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా జరిమానాల రూపంలో పవర్ గ్రిడ్‌కు ఎంత చెల్లించారు? యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంతో ఏ మేరకు భారం పడనుంది? భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంతో జరిగిన నష్టమెంత..? తదితర అంశాలపై విచారణ నిమిత్తం ప్రభుత్వం ఈ కమిషన్‌ను నియమించింది. విచారణ పూర్తిచేసిన లోకూర్ గత నెల 29న పూర్తిస్థాయి నివేదికను ఇంధన శాఖ కార్యదర్శికి అందించారు. అయితే.. ఈ నివేదికలో కీలక అంశాలను కమిషన్ పేర్కొంది. ముఖ్యంగా తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవకతవకలు జరిగినట్లుగా కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు ఆరు ఏడు అంశాలలో ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించింది. దాంతో ప్రభుత్వ ఖజానాపై భారీగా భారం పడిందని నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. కొనుగోలులో ఏ మేరకు అవకతవకలు జరిగాయి..? బాధ్యులు ఎవరు..? అనే అంశాలను సైతం పొందుపరిచినట్లుగా తెలిసింది. ప్రధానంగా ఇందులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మరికొందరి పేర్లను ప్రముఖంగా పేర్కొన్నట్లుగా సమాచారం. ఎట్టకేలకు ప్రభుత్వానికి నివేదిక అందడంతో మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా అటు అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ అవకతవకల అంశంలో వేగంగా చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది. రానున్న కేబినెట్ సమావేశంలోనే చర్చించి.. ఆయా నిర్మాణాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ఇతరులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లుగా సమాచారం. అనంతరం కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీసుకునే చర్యలపై సభలోనే ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

## గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుంది..
## మంత్రి సీతక్క హాట్ కామెంట్స్

హైదరాబాద్ : గత ప్రభుత్వం అప్పుల వల్ల గంటకు మూడు కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నా.. మా ప్రభుత్వం ఉద్యోగులకు, విద్యార్థులకు మేలు చేస్తోందన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవనంలో గిరిజన సంక్షేమంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల కోసం హెల్త్ మానిటరింగ్ యాప్‌ను ప్రారంభించారు. ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించిన పలువురు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహుకరించారు.

విద్యార్థులను సొంత పిల్లల్లాగా చూసుకోవాలి

అనంతరం సమావేశంలో సీతక్క మాట్లాడుతూ.. తాను ఏ శాఖలో ఉన్నా మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందని అన్నారు. నా ప్రాణం ఆదివాసీ, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుందన్నారు. వారి సమస్యలను తెలుసుకునేందుకు అచ్చంపేట వంటి ప్రాంతాలకు వెళుతూ ఉంటానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు కల్పించారని, బదిలీల ప్రక్రియను పూర్తి చేశారని వివరించారు. దీంతో 5 వేల మంది ఆశ్రమ పాఠశాల టీచర్లకు ప్రయోజనం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు, టీచర్లు వారధులని, టీచర్లు మనసుపెట్టి పని చేయాలని సూచించారు. విద్యార్థులను సొంత పిల్లల్లాగా చూసుకోవాలని, సొంత పిల్లల్లాగానే వారిని తీర్చిదిద్దాలని తెలిపారు.

నాది కూడా హాస్టల్ జీవితమే..

నాది కూడా హాస్టల్ జీవితమే చిన్నప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని అన్నారు. హాస్టల్ పిల్లలంటే చులకన భావం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మనల్ని అవహేళన చేసే వారికి గుణపాఠం చెప్పేలా కసితో కష్టపడాలి.. అప్పుడే ఎదుగుతామని సూచించారు. 16 ఏళ్ల తర్వాత కాస్మొటిక్ చార్జీలను మూడు రేట్లు పెంచామన్నారు. ఏడేళ్ల తర్వాత డైట్ చార్జీలను 40 శాతం పెంచామన్నారు. గత ప్రభుత్వం విద్య వ్యవస్థకు చేసిదేం లేదని మండిపడ్డారు. హాస్టల్ల కోసం గతంలో కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేవని, నాసిరకం వస్తువుల కొనుగోలుపై విచారణ జరిపిస్తామన్నారు. హాస్టల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న సమస్యలు సృష్టించి బయట శక్తులు మనకు అపఖ్యాతి తెచ్చే కుట్రలు చేస్తున్నారని సూచించారు. ఐటీడీఏ పనితనాన్ని మెరుగు పరచాలన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం రూ. 17 వేల కోట్లు కేటాయించారని, సమగ్రంగా బడ్జెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఐటీడీఏ పీవోలు చాలా పవర్ఫుల్ అని, ఆ ప్రాంతాల పరిపాలకులు మీరేనని అన్నారు. విస్తృతంగా పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయన్నారు. ఉపాధి అవకాశాల కోసం మన ప్రాంతాన్ని దాటి వెళ్లేలా తీర్చిదిద్దాలని, ఉన్న ఊరిలోనే ఉపాధి రావాలంటే కష్టమన్నారు.

## "ఫిక్స్" చేసిన పవన్, ఆ వ్యాఖ్యల వెనుక- లెక్క పక్కా..!!

అమరావతి : పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ పిఠాపురంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు కారణమయ్యాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పవన్ బహిరంగంగా హోం మంత్రికి.. పోలీసులకు సూచనలు చేస్తూనే చురకలు అంటించారు. ఆగ్రహం వ్యక్తం చేసారు. తానే హోం శాఖ స్వీకరిస్తే అంటూ వ్యాఖ్యలు చేసారు. అయితే, అంతర్గతంగా చెప్పాల్సిన అంశాలు ఇలా ఓపెన్ గా చెప్పటం వెనుక పవన్ భారీ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది.

పవన్ ఫిక్స్ చేసారా :- పిఠాపురం వేదికగా పవన్ రాష్ట్రంలో శాంతి భద్రతల పైన స్పందించారు. రాష్ట్రంలో బావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఏది పడితే అది మాట్లాడితే సహించాలా అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో వరుసగా జరగుతున్న పరిణామాలను ప్రస్తావించారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. హోం మంత్రి, డీజీపీకి బహిరంగ సూచనలు చేసారు. పవన్ వ్యాఖ్యల పైన చర్చ మొదలైంది. పవన్ వ్యాఖ్యలతో హోం మంత్రి తన శాఖ నిర్వహణలో విఫలమయ్యారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రజలు తమను తిట్టుకుంటున్నారని.. పోలీసులు సమర్ధవంతం గా పని చేయాలని పవన్ బహిరంగంగా చెప్పటం కూడా ప్రభుత్వంలోని ముఖ్యులకు అంతు చిక్కటం లేదు.

ఓపెన్ కామెంట్స్ :- డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు సరిగా లేవనే విధంగా వ్యాఖ్యలు చేయటం ఏంటనే ప్రశ్న టీడీపీ క్యాంపులో మొదలైంది. పరిస్థితిలో మార్పు రాకుంటే తానే హోం శాఖ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పటం ద్వారా పరోక్షంగా అనిత పని తీరు సరిగ్గా లేదనే సంకేతాలు ఇచ్చినట్లు విశ్లేషణలు వస్తున్నాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పైన విపక్షాలు పవన్ ను టార్గెట్ చేస్తున్నాయి. ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పవన్ ఒక్కసారిగా సొంత ప్రభుత్వంలోని వారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ డిస్కషన్ గా మారాయి. తనకు పదవులు డోన్ట్ కేర్ అంటూ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీస్తున్నాయి.

పవన్ వ్యాఖ్యల వెనుక :- పవన్ కు లా అండ్ ఆర్డర్ గురించి చెప్పాలంటే స్వయంగా సీఎం చంద్రబాబుతో కలిసి డిస్కస్ చేసే అవకాశం ఉంటుంది. లేదంటే మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించవచ్చు. కానీ, ఇలా ఓపెన్ గా డిప్యూటీ సీఎం హోదాలో ఉంటూ సహచర మంత్రి వైఫల్యం చెందున్నతారనే విధంగా చేసిన వ్యాఖ్యలు టీడీపీ నేతలకు నచ్చటం లేదు. రాష్ట్రంలో క్రిమినల్స్ కు యోగి ఆదిత్యనాద్ తరహాలో కావాలని పవన్ వ్యాఖ్యానించారు. అలాంటి పరిస్థితికి నెట్టేస్తున్నారని చెప్పుకొచ్చారు. డీజీపీ, నిఘా అధికారులు బాధ్యత తీసుకోవాలని.. గత ప్రభుత్వ తరహాలో ఉండకూడదని చెప్పిన అంశాన్ని గుర్తు చేసారు. పవన్ అరెస్ట్ చేయటానికి గతంలో అధికారులు ముందున్నారని.. ఇప్పుడు మాత్రం క్రిమినల్స్ ను అరెస్ట్ చేయటానికి వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలు జనసేన శ్రేణుల్లో ఉత్సాహం పెంచితే.. టీడీపీ క్యాంపులో ఆందోళనకు కారణమవుతున్నాయి.ద

## హైదరాబాద్ తో పోటీగా విశాఖ... బాబు మాస్టర్ ప్లాన్!

మొదటి పేజి తరువాయి

విశాఖ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ అని టీడీపీ కూటమి ప్రభుత్వం నమ్ముతోంది. / అమరావతిని ఏపీకి ఏకైక రాజధానిగా చేస్తూనే విశాఖను కూడా ధీటుగా అభివృద్ధి చేయాలని చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్ట్ ని గాడిన పెడుతున్నారు. రైల్వే జోన్ కి వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తున్నారు. అదే విధంగా భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్రా సహా విశాఖ దశను మార్చే గేం చేంజర్ ని భావిస్తున్నారు. అలాగే మూలపేట ఎయిర్ పోర్టు పూర్తి చేయడంతో పాటు శ్రీకాకుళంలో మినీ ఎయిర్ పోర్టుని కూడా తీసుకుని వస్తే వెనకబడిన శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి బాటన పడుతుందని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో సర్వీస్ సెక్టార్ గా ఉన్న ఐటీ పరిశ్రమలను విశాఖలో అభివృద్ధి చేయాలని చూస్తున్నారు. అలాగే పారిశ్రామిక కేంద్రంగా మార్చాలన్నది ప్రణాళికగా ఉంది. విశాఖ సిటీలో లో ప్రస్తుతం జనాభా ఇరవై ఆరు లక్షలుగా ఉంది. దానికి ఉత్తరాంధ్రా జిల్లాలతో అనుసంధనాం చేస్తూ కోటి జనాభాగా పెంచగలగాలని బాబు అధికారుల సమావేశంలో ఆదేశించారు. హైదరాబాద్ కి ధీటుగా విశాఖ ఎదగాలని ఆయన కోరుకున్నారు. ఈ రోజున హైదరాబాద్ కోటి మంది జనాభాతో ఉంది అంటే చుట్టు పక్కన ఉన్న ప్రాంతాలు అన్నీ హైదరాబాద్ లో కలిశాయి. అదే విధంగా విశాఖ వంటి మెగాసిటీలో ఇతర ప్రాంతాలు కనుక కలిస్తే కోటి జనాభాతో ఈ సిటీ కూడా ఏపీకి అద్భుతమైన నగరంగా మారుతుందని బాబు భావిస్తున్నారు అని అంటున్నారు విశాఖను అభివృద్ధి చేసే విషయంలో అధికారులు తమ ఆలోచనలకు పదును పెట్టాలని రటన్ టాటా స్ఫూర్తితో పాటు బడా పారిశ్రామికవేత్త జీఎమ్మార్ సంస్థలను కూడా ఆదర్శంగా తీసుకుని విశాఖను నంబర్ వన్ గా చేయాలని కోరారు. దీనిని బట్టి చూస్తే చంద్రబాబు ఏపీలోని అన్ని నగరాలను అభివృద్ధి చేయడంతో చేయపాటు ఏపీకి వాటిని గ్రోత్ ఇంజన్లుగా వాడుకోవాలని చూస్తున్నారని అర్థం అవుతోంది. రాష్ట్రానికి ఒక రాజధాని ఉండాలి కాబట్టి అమరావతిని ఎంపిక చేసినా విశాఖ ప్రాముఖ్యతను కూడా విస్మరించకుండా అభివృద్ధి చేయడం ద్వారా ఏపీలో వీలైనన్ని మహా నగరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఏపీకి రానున్న కాలాలలో భారీగా ఆదాయం వస్తుందని బాబు భావిస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద బాబు మాస్టర్ ప్లాన్ ని చూసిన వారు అంతా విశాఖ దశ తిరిగినట్లే అని అంటున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు గొప్ప వరాలు ఇస్తున్న మోడీ..
## లిస్ట్ లో ఏమేం ఉన్నాయంటే?

న్యూఢిల్లీ : కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెట్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 20247లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.

నూతన ప్రణాళికలివీ..

:- కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ-తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాస్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనున్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోంది.

తెలుగు రాష్ట్రాలకు ఇవీ..

:- ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదేవిధంగా నాగపూర్ - హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్-విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.

పోర్టు కనెక్టివిటీ :- పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ - బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్-కటక్-విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్-65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్-కాకినాడ-రామేశ్వరం-విజయవాడ-గుంటూరు-ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట-మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

## పెదముషిడివాడ పంచాయతీలో రోడ్లు నిర్మాణానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శ్రీకారం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం. పెదముషిడివాడ పంచాయతీలో సరిగా రోడ్లు లేకపోవడం వల్ల గుంతలు గుంతలు ఉండడంవల్ల పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు రోడ్ల నిర్మాణం చేపట్టారు. పెదముషిడివాడ మార్కండేయ నగర్ కాలనీ వాసులకు గతంలో తీవ్ర ఇబ్బంది పడుతుండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రోడ్ల నిర్మాణం చేపట్టారు మార్కండేయ హైస్కూల్ గుండా వెళ్లే రోడ్ ఈ మర్రిపాలెం దాకా రోడ్లు నిర్మాణం చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్.పల్లా నాగమణి. ఎంపీటీసీ. ఒమ్మి వెంక్టరావు .ఎన్.ఆర్.జి. ఎస్. గ్రామ పంచాయతీ నిధులుతో సహకారంతో సీసీ రోడ్ నిర్మాణం జరుగుతుందని. ఈ ఒక్క రోడ్ నిర్మాణాన్ని పర్యవేక్షతున్న వార్డు నెంబర్ యలమర్తి బుజ్జి గ్రామ సర్పంచ్ తనయుడు పల్లా అప్పారావు డైనమిక్ లీడర్ (కబడ్డి అప్పారావు).

## రబీ సీజన్ ప్రారంభమై... పెట్టుబడులకోసం ఎదురు చూస్తున్న రైతులు



పుల్లలచెరువు, మండలరిపోర్టర్ – లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): పుల్లల చెరువు మండలం తహస్లీదారు అహ్మద్ నయమ్ కు సిపిఐ పార్టీ నాయకులు గోపవరపు గురవయ్య వినతి పత్రం అందజేశారు ఇందులో భాగంగా2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ. 20వేలు పెట్టుబడిసాయం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్ లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడికోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడిసాయం ఇచ్చి ఆదుకోగలరు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 5 సంవత్సరాలుగా అటకెక్కింది. ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు మీరు చేస్తున్న కృషి అభినందనీయం. అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటిరంగ అభివృద్ధికి తోడ్పడగలరు.రాష్ట్రంలో సుమారు 40వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయి. గత అనేక సంవత్సరాలుగా చెరువులు అక్రమణలకు గురై కనీస మరమ్మత్తులకు నోచుకోలేదు. చెరవుల పునరుజ్జీవనానికి తమరు దృష్టిసారించగలరు.32 మంది విద్యార్థుల ప్రాణత్యాగాలు, ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలరు.ఉక్కుతోపాటు రైతులకు అవసరమైన పుష్కర యూరియా (అమ్మోనియంసల్ఫేట్) క్రూడ్ ఆయిల్, కోలార్వాష్ అయిల్,గ్యాస్, ఆంథ్రాసీన్ అయిల్, హేవీ క్రూడ్ బెంజాల్ తదితర 20 ఉత్పత్తులను ఉక్కు ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నది. ఇటువంటి ప్రయేజనకర ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకించాలి.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో పేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టులకోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలి.ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పం టలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

## త్రిపురాంతకం కేంద్రంగా రాజ్యమేలుతున్న రేషన్ మాఫియా

### కుటమితో కుమ్మక్కై దర్జాగా వ్యాపారం

### అతని కనుసన్నల్లోనే సివిల్ సప్లై అధికారులు.



ఎర్రగొండపాలెం ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): త్రిపురాంతకంలో రేషన్ మాఫియా రోజురోజుకు వారి అక్రమ రేషన్ దందాను విస్తరిస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం నలుమూలల నుంచి వీరు నేరుగా రేషన్ డీలర్ల దగ్గర క్వింటా 1800 వందల రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అందులోని వ్యాపారులు చెప్పుకుంటున్నారు. నియోజకవర్గంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం కార్డుదారులకు కిలో పది రూపాయలు చొప్పున వారికి థాయిలాలు రాలపి ఆయా డీలర్లు ఈ రేషన్ మాఫియాకు క్వింటా 1800 వందల రూపాయలకు చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని ఆ వ్యాపారి త్రిపురాంతకం సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న రేషన్ మిల్లులో రీ క్లీనింగ్ చేసి సుమారు 3200 రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. గతంలో ఎర్రగొండపాలెంలోని వినుకొండ రోడ్ లొని రైస్ మిల్లులో ఈ తతంగమంతా నడిపించేవారు. అప్పటిలో ఆ రేషన్ మిల్లు కర్నూలు జిల్లా ఆత్మకూరు డిఎస్పి చొరవతో పట్టుబడిన ఆ యొక్క రీ సైక్లింగ్ రేషన్ మిల్లులో భారీగా వందల టన్నులలో పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని ఆ యొక్క రీసైక్లింగ్ రేషన్ మిల్లును నియోజకవర్గంలోని బలమైన రాజకీయ నేతలు సిఫారసు చేసిన లెక్కచేయని అప్పటి డి.ఎస్.పి ఆ మిల్లును సీజ్ చేశారు. దీంతో ఆ వ్యాపారాన్ని త్రిపురాంతకంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ రైస్ మిల్క్ షిఫ్ట్ చేశారు. ఈ యొక్క అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి అణువుగా ఉంటుందని భావించిన రేషన్ మాఫియా త్రిపురాంతకం జాతీయ రోడ్డకు ఆనుకొని ఓ మిల్లు కూత వేటు దూరంలో ప్రారంభించి వీరి అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పూలు ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయి. అతనికి ఏ ప్రభుత్వం వచ్చినా అతనిని ఆపేవారు లేరు అనే విధంగా అధికారులను, రాజకీయ నాయకులను డబ్బు ద్వారా మేనేజ్ చేసుకుని ఈ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. వీరిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ అక్రమ వ్యాపార దందాను అరికట్టి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని కార్డుదారులైన పేద ప్రజలు కోరుతున్నారు.

## టంగుటూరులోపలుచోట్ల భూమి పూజ కార్యక్రమం!





టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పరిష్టాత్మకంగా తీసుకున్న రోడ్లు డ్రైనేజీలు మరమ్మతులు సంబంధించి భూమిపూజ కార్యక్రమం సోమవారం టంగుటూరులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టంగుటూరు ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తమ ధ్యేయంగా ముందుకు వెళతామని త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టంగుటూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ రజక పాలెం తదితర ప్రాంతాల్లో నిర్మాణ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మక్కెన కోటేశ్వరరావు స్థానిక సర్పంచ్ మధిరాల మమత జక్కుల శ్రీను పంచాయతి సెక్రెటరీ హరిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన డి.ఈ. శేషయ్య





తుగ్గలి, మండల రిపోర్టర్ – మాధవ్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని బొంది మడుగుల గ్రామ పంచాయతి లో పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొంది మడుగుల గ్రామ సర్పంచ్ ఎన్.చౌడప్ప,గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా సిసి రోడ్డు పనులను నిర్మించేందుకు పంచాయతీ రాజ్ డివిజన్ ఇంజినీర్ శేషయ్య గ్రామంలో సిసి రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్ దశరథ రామిరెడ్డి. గ్రామ సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ శంకర్. సచివాలయం సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడికి మీసేవ కేంద్రాన్ని కల్పించండి - కూటమి నాయకులు



కారంపూడి, మండల రిపోర్టర్ – కె. సాగర్ (శుభోదయం న్యూస్):పల్నాడు లోనే విశిష్ట స్థానం కలిగిన కారంపూడి నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని కారంపూడి తెదేపా నాయకులు శావుకారు జానీ, మురళి వాపోయారు. పేరుకు మేజర్ పంచాయతీ అయినా కనీసం మీసేవ కేంద్రం కూడా కారంపూడిలో లేదని,మీసేవ లేకపోవడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల అవసరాలను అదునుగా చేసుకుని దళారులు వారి వద్ద నుండి డబ్బును అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారని, సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార కార్యక్రమంలో ఈ సమస్యను కూటమి నాయకులు తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు.కారంపూడి గ్రామానికి మీసేవ కేంద్ర%శీ% ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రాన్ని తహసీల్దార్కు కూటమి నాయకులు అందజేశారు.ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకువెళ్తామని జనసేన నాయకుడు పాలేపోగు బాబు తెలియజేసారు.

## ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ వారు మాకు రక్షణ కల్పించండి - భూమిక శ్రీ



ఏపీ స్టేట్ బ్యూరో– కోటేశ్వరావు (శుభోదయం న్యూస్) విజయవాడ : ప్రేమ పెళ్ళి చేసుకున్న తనకు తల్లిదండ్రులు నుంచి రక్షణ కల్పించాలని సరిధే భూమిక శ్రీ కోరారు. సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం రాజేంద్ర నగర్ కు చెందిన తాను అదే ప్రాంతానికి చెందిన పెనుమచ్చల హరిప్రసాద్ తో గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నామని తెలిపారు. విషయం తెలుసుకున్న తమ తలిదండ్రులు మూడు సంవత్సరాల క్రితం హరిప్రసాద్ పై కేసులు పెట్టి జైలుకు పంపారని తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 29వ తేదీన ఏలూరులోని బహుజన సేన కార్యాలయంలో బౌద్ధ ధర్మ హిందూ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం సామాజిక సమతా వివాహం చేసుకున్నామని తెలిపారు. నాటి నుంచి తామిద్దరినీ చంపేస్తామని తమ తలిదండ్రులు బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి మా ఇద్దరినీ వేరు చేయొద్దని కోరుకుంటున్నాం.ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు స్పందించి మాకూ రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పెనుమచ్చల హరిప్రసాద్, గుత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## జగనన్న రీసర్వేలో భూ రికార్డులు మార్చివేశారు-గ్రామ సభలో ఫిర్యాదు



బుచ్చయ్యపేట మండల రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్):, రీసర్వేతో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు రైతులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.సోమవారం మంగళాపురంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు.గత వైసీపీ ప్రభుత్వములో నిర్వహించిన రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరిచేయాలని పలువురు రైతులు డిటి మురళికి అర్జీలు సమర్పించారు. కుముందానిపేటలో తన భూమిని తన సమీప బంధువులు పేరిట రీసర్వేలో మార్చి వేశారని వడ్డాదికి చెందిన దొండా లక్ష్మి ఫిర్యాదు చేశారు.ఖాతా నెంబరు 96 సర్వే నెంబర్లు 49/1లో 50 సెంట్లు,సర్వే నెంబరు 96/3లో 65 సెంట్లు భూమి ఉండేదని ఆమె పేర్కొన్నారు.రీసర్వే సమయంలో తాము అందుబాటులో లేకపోవడంతో తమ సమీప బంధువులు స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా ఆన్ లైన్ 1బిలో రికార్డులు మార్చి వేశారని తెలిపారు.గత 40 ఏళ్లుగా తన పేరిట ఆన్ లైన్,పాసు పుస్తకాలు,ఆడంగల్ లో రికార్డులు ఉన్నప్పటికీ స్థానిక రెవెన్యూ సిబ్బంది రికార్డులు మార్చి వేసారన్నారు. స్థానిక వీఆర్వోకి ఎన్నిసార్లు చెప్పిన తమ సమస్యను పట్టించుకోలేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఎటువంటి హక్కు లేకపోయినప్పటికీ తన భూమిని వేరొకరి పేరు మీద మార్చివేశారని తనకు న్యాయం చేయాలని బాధితురాలు దొండా లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

## బాల్య వివాహం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### తహసిల్దార్ రమణారావు,

### సిడిపిఓ సరోజని, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కరుణ కుమారి



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): బాల్య వివాహాలు నిర్వహించిన అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు అని తహసిల్దార్ బివి రమణారావు హెచ్చరించారు. సోమవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్ ఒ లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి కార్యకర్తలకు అవగాహన




కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరోజిని తహసిల్దార్ రమణ రావు, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కరుణ కుమారి లు ప్రభుత్వం బాల్యవాహాలపై కఠిన చట్టాలు తీసుకొని వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు .అమ్మాయి కనీస వయసు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని లేనిచో కఠిన నిబంధన ఉందని దానిని అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకి వివాహాలు జరిపి వారి జీవితాలు నాశనం చేయవద్దని తల్లిదండ్రులని కోరారు. చిన్న వయసులో బాల్య వివాహాలు జరపడం వల్ల ఆరోగ్యరీత్యా




పుట్టే బిడ్డ ఎదుగుదల లేక ప్రాణాపాయస్థితికి చేరుకుంటారని వారు తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం 2006 11(1)సెక్షన్ ప్రకారం 2 సంవచ్చరాల వరకు కటిన కారాగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే పోలీసులకి గాని ,ఐసిడిఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్ లైన్ కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు గోళ్ల పద్మజ,పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తిక శోభ



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తిక మాసం తొలి సోమవారం సందర్భంగా భక్తుల విశేష పూజలతో శివాలయాలు కార్తిక శోభను సంతరించుకున్నాయి. కార్తిక మాసంలో సోమవారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి శైవక్షత్రాలను దర్శించుకుంటే శుభమని అందరూ భావిస్తారు. తెల్లవారుజామున.. ప్రదోషకాలంలో ఉపవాసం ఉండి స్వామికి అభిషేకం చేస్తే దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం కలగటమే కాకుండా ఆరోగ్యం కుదుటపడుతుందని భక్తుల విశ్వాసం.తొలి సోమవారం కావడంతో ఉదయం నుంచే మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు శివారాధనలు చేశారు. వేకువజాముననే సత్రశాల శైవక్షేత్రం సమీపంలోని పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. మూల విరాట్ కు అర్చకులు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. సాయంత్రం ప్రదోషకాల సమయంలో ఇంటిలోని పూజ గదిలో దీపారాధన చేసిన భక్తులు శివాలయాలకు వెళ్లి పరమేశ్వరుని దర్శించుకుని దీపారాధనలు చేశారు. పలు ఆలయాల్లో కార్తిక పురాణ పఠనం నిర్వహించారు.

## నైపుణ్య గణన సర్వే పై శిక్షణ




కంచిలి, మండల రిపోర్టర్ – లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): కంచిలి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి తిరుమలరావు అధ్యక్షతన సోమవారం నైపుణ్య గణన సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నైపుణ్య గణన సర్వే ప్రతీ ఇంటికి నిర్వహించాలని దీని వలన యువతకు వారి యొక్క విద్యా మరియు నైపుణ్యత ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్ననందున దీనిని పక్కాగా ఎవరిని విడిచిపెట్టకుండా సర్వే నిర్వహించాలని ఎంపీడీవో వి.తిరుమల రావు తెలిపారు. నైపుణ్య గణన సర్వే పై టి. తేజేశ్వర రావు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పి. జగదీష్,డిజిటల్ అసిస్టెంట్, బి.రమేష్,వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం ఓ టి లు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం యస్. ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివో ఏ లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మాసం కార్తీక మాసం



కంచిలి (శుభోదయం న్యూస్): అన్ని మాసాలలోకెల్లా అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం.ఇది చంద్రుడు కృత్తిక మాసంలో ఉండటం వల్ల ఈ మాసానికి కార్తీక మాసం అనే పేరు వచ్చింది . పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన మాసం ఇది. ఈ నెల రోజులు శివారాధన చేస్తూ కార్తీక సోమవారాలు ఉపవాసాలు ఆచరిస్తూ ఆ భోళా శంకరుడి అనుగ్రహం పొందటం కోసం ప్రయత్నిస్తారు. ఈ ఏడాది కార్తీక మాసం నవంబర్ 2 నుంచి ప్రారంభమైంది. అత్యంత మహిమాన్వితమైన మాసం ఇది. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో ఈ మాసం మొత్తం భక్తిపారవశ్యంతో మునిగిపోతుంది.కార్తీకమాసంలో ఏ శివాలయం చూసినా భక్తులతో కిటకిటలాడిపోతుంది. రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు చేస్తూ భక్తులు శివుని అనుగ్రహం కోసం పరితపిస్తారు. అయ్యప్ప దీక్షలు ప్రారంభమయ్యేది ఈ నెలలోనే. కార్తీక మాసం మొదటి రోజు నుంచి మకర సంక్రాంతి వరకు దీక్షలు చేస్తారు. శివాలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహిస్తూ తమ దోషాలు, బాధలు తొలగిపోవాలని కోరుకుంటూ శివుడికి మొరపెట్టుకుంటారు.ఈ మాసంలో శివలింగానికి బిల్వ దళాలతో అర్చన చేయడం వల్ల స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి చాలా విశిష్టత ఉంటుంది. ఈరోజు పవిత్ర నదీ స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పున్నమి వెలుగుల్లో కార్తీక దీపాలను వెలిగిస్తారు. వాటిని పారే నీటిలో లేదా చెరువులో విడిచిపెడతారు. ఇక సోమవారాలు అత్యంత విశిష్టమైనవిగా పిలుస్తారు. హిందూమతంలో కార్తీకమాసం ప్రత్యేకమైనది. సాక్షాత్తు భగవంతుడు శివునికి పవిత్రమైన మాసం ఇది. ఈ నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మాలు చేసినవారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా లభిస్తుందని అంటారు. కార్తీకమాసం సోమవారం నాడు ప్రారంభమైతే అది ఒక విశేషం. సోమవారం పూట కార్తీక్ మాసం ప్రారంభం శుభ ఫలితాలను సంకేతమని పురోహితులు చెబుతున్నారు. అందుచేత కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం చాలా మంచిది. కార్తీక మాసంలో తులసి మొక్కచెట్టు ఉసిరికాయ దీపాలు, ఈ వారంలో ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో శివునిని కొ కొలిస్తే మాంగల్య భాగ్యం చేకూరుతుందని విశ్వాసం. ఇంకా చెప్పాలంటే ఈ సోమవారాల్లో శైవ భక్తులు నిష్ట నియమాలతో శివుని ఆరాధిస్తారు. సోమవారం సూర్యోదయానికి పూర్వమే బ్రహ్మీ ముహూర్తమున స్నానమాచరించి హర హర శంభో అంటూ శివుణ్ణి స్తుతిస్తే పాపాల నుంచి విముక్తి లభించడంతోపాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయి. ఈ మాసమంతా ఉపవాసముండి చెవి నుండి కొలిస్తే కైలాసవాసం సిద్ధిస్తుందని శాస్త్రోక్తం. దీనినే కార్తీక నత్తాలు అంటారు. సోమవారం ఉదయం స్నానాదికార్యక్రమాలను పూర్తిచేసుకుని పొడి బట్టలు ధరించి మొదటగా దీపారాధన చేయాలి.అనంతరం శివునిని రుద్రాభిషేకం చేయించి శివవ్రత నియమాలను పాటించాలి. ఈ విధంగా చేయడం ద్వారా నిత్య సిరి సంపదలు సుఖ సౌఖ్యాలతో వర్ధిల్లుతారని విశ్వాసం.



## జిన్నారం మండల నాయకులకు డా,, ఏపీజే అబ్దుల్ కలాం జాతీయస్థాయి ఐకాన్ అవార్డు గౌరవ పురస్కారం 2024 ప్రధానం




పటాన్చెరు (శుభోదయం న్యూస్) : శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల హైదరాబాద్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్. లో నిర్వహించిన భారత మాజీ రాష్ట్రపతి డా,, ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకుని సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు వివిధ రకాల సేవలు చేస్తున్న యల్.సురేందర్ గౌడ్ (మాజీ) సర్పంచ్ గ్రామపంచాయతీ మాదారం, దళితరత్న డా,, ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు: ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, (జిన్నారం) గ్రామం. దళిత రత్న కె.అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి: ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, (మాదారం) గ్రామం. కైతలాపురం రాములు తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర నాయకులు, (బీరంగుడ) గ్రామం. ఈ నలుగురికి జాతీయస్థాయి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఐకాన్ అవార్డు 2024 అవార్డులకు ఎంపిక చేసిన అంతర్జాతీయ కళాకారులు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్, డినోషనల్ భారత బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్, ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు: నాట్య విజ్ఞాన్ డా,, కళా అశోక్ నక్క, నాట్య మయూరి కే.భవాని రవికుమార్ ఫౌండర్ ఆఫ్ శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల, బీరంగూడ. మాజీ అదనపు కలెక్టర్ సిని పి.నర్సయ్య, ఘంటసాల పవన్ కుమార్, ముచింతల్ చిన్న జీయర్ స్వామి ఆస్థాన నాట్యచార్యులు. యండమూరి తులసి, నాట్య అకాడమీ. డా,, శ్రావణి వేదాంత డాన్స్ ఇనిస్టిట్యూట్ వారి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ... సమాజంలో మేం చేస్తున్న సేవలను గుర్తించి మమ్మల్ని సమాజానికి పరిచయం చేస్తూ మాకు భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపిక చేసిన శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు: డా,, కళా అశోక్ నక్క గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అవార్డు ద్వారా మాకు మరింత సమాజసేవ చేసే బాధ్యత పెరిగిందని ఇంకా భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలతో జిన్నారం మండలాన్ని మరింత ముందుకు తీసుకుపోయి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జిన్నారం మండలం పేరు ప్రతిష్టలను కీర్తిని తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## గోదావరిఖని శాఖ గ్రంథాలయానికి కాంపిటీటివ్ పుస్తకాలు బహుకరించిన శ్రీ ప్రసన్న హరికృష్ణ

### విన్నర్ టీం సభ్యులు గడ్డం మధు గౌడ్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించే శ్రీ ప్రసన్న హరికృష్ణ గారు ఇచ్చిన మాట మేరకు సోమవారం రోజున గ్రూప్స్ కు సంబంధించిన బుక్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విన్నర్స్ టీం సభ్యులు గడ్డం మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రసన్న హరికృష్ణ గారు చేస్తున్న ఉచిత పుస్తకాల పంపిణీ చాలా ఉన్నతమైన నిర్ణయమని ఎలాంటి స్వార్థం లేకుండా సమాజసేవ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గారినీ పెద్దల సభకు పంపించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కు కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉందని ఇంకా ఎన్రోల్మెంట్ చేసుకొని వారు ఎవరైనా ఉంటే ఉచిత ఎన్రోల్మెంట్ నంబర్స్ 9063429414, 90633000999 కాల్ చేసి ఎన్రోల్మెంట్ చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీ భారతీ గారు మరియు విన్నర్స్ టీం సభ్యులు హరీష్,శ్రీధర్ గౌడ్,లింగన్న యాదవ్,గర్రెపల్లి రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలలో రైతులకి అవగాహన సదస్సు ..!




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలంలోని పాకల గ్రామము నందు జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో =ాఖీూూా=% పథకము 2024-25 రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం లో డి. పి. డి. ఆత్మా యమ్. సుబ్రహ్మణ్యేశ్వర రావు రైతులు పంటల యాజమాన్యం పై సరైన అవగాహన కల్పించుకొని పంటలను చీడ పీడల నుండి కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చు తగ్గించుకోవాలని తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం శిక్షణా సమన్వయకర్త యస్. రామ్మోహన్ ఎరువుల యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి. రమేష్ వరి లో రకాలు, నారుమడి యాజమాన్యం, చీడ పీడల నివారణతో పాటు రైతులు అడిగిన సమస్యలకు సరైన సలహాలు ఇచ్చినారు.అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై కరదీపిక ను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. సుధాకర్ , డి. ఆర్. సి. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరనాధికారి,వి. ఎ. ఎ లు మరియు రైతులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు..నమ్మవద్దు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) :సైన్స్..మూఢనమ్మకాలు అనే అంశం పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పాపన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు అధ్యక్షత న విజ్ఞానవేదీక నరేష్ విద్యార్థులకు మూఢనమ్మకాలు నమ్మవద్దు,సైన్స్ ను మాత్రమే నమ్మలని ప్రయోగ రూపంలో చూపెట్టి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులలో ఉన్న మూఢనమ్మకాల పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసాడు.అలాగే విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్ తీసుకొని విద్యార్థులకు లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈసందర్భంగా ఏఎస్ఐ సంగన్న,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం..ప్రత్యేక పూజలు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ): కార్తీక మాసం సోమవారం సందర్భంగా మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ గంగమ్మ కి గంగహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే వనదుర్గమ్మ ఆలయంలో మహా లింగం రూపంలో ప్రత్యేక దీపారాధన చేశారు.

## సముద్ర తీర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి

### ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణమ నాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం అచ్చుతాపురం మండలం, కార్తీక మాసం శుభ సందర్భంగా విహారయాత్రలకు ముఖ్య గమనిక..కార్తీక మాసం ప్రారంభమైంది కాబట్టి ఈ మండలాల పరిధిలో ఉన్న, తిక్కవానిపాలెం, ముత్యాలమ్మ పాలెం, తంతడి,పూడిమడక,సముద్రపు తీర ప్రాంతాలకు భక్తులు యావన్మంది, విహార యాత్రల కింద పికినికులు, వన భోజనాలు, జరుపుకోవడానికి, కుటుంబ సభ్యులతో స్నేహితులతో, సముద్రపు తీర ప్రాంతాలకు వస్తూ ఉంటారు. ఈ ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి దీన్ని పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వ పాలకులకు, ఆయా మండలాల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి, ముఖ్యంగా సిఐ గారికి, ఎస్ఐ గారికి, ప్రభుత్వ అధికారులకు, ప్రమాదాలు జరగకుండా సముద్రపు తీర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఒక ప్రకటనలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణమ నాయుడు పేర్కొన్నారు.

## పవర్ చలనచిత్రం టైటిల్ ఓపెనింగ్

### ఫస్ట్ లుక్ బ్రోచర్ ను విడుదలలు చేసిన ప్రముఖ సినీ నటులు సుమన్



విజయవాడ, (శుభోదయం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే అంచనాలకు మించని సంచళనాలను సృష్టిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్గా మారిన పవర్ చలనచిత్రం టైటిల్ ఓపెనింగ్ ఫస్ట్ లుక్ బ్రోచర్ ను విజయవాడలోని హనుమాన్ పేటలో గల అనుమల లక్ష్మణరావు ఫంక్షన్ హాలు నందు ప్రముఖ సినీ నటులు సుమన్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంపవర్ చలనచిత్ర దర్శకులు, సౌత్ ఇండియన్ ఫిలిమ్ అర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షులువెంకట రమణ పసుపులేని ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సంధర్భంగా సినీ నటులు సుమన్ మాట్లాడుతూ పవర్ చలనచిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో సత్తా చాటనున్నట్లు తెలిపారు. పవర్ సినిమాలోని సామాజికంశాలతో పాటు సంచలనసన్నివేశాలు ఎంతగానో ఆకట్టుకోనున్నట్లు చెప్పారు. వైవిధ్య భరితంగా మానవీయకోణంలో మూస పద్ధతులకు భిన్నంగా సాగే కథాంశంతో పవర్ సినిమాను దర్శకుడు వెంకట రమణ పసుపులేటి చక్కగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సినీ నటులు సుమన్ ను శారదా కళాశాల కమిటి అధ్యక్షులు డోకిపర్తి శంకరరావు, సౌత్ ఇండియన్ ఫిలిమ్ అర్టిస్టు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొండిశెట్టి సురేష్ బాబుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్ అర్టిస్టు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, నటీనటులు, చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ కు ఆత్మీయ స్వాగతం పలికిన ఎం పి బికె



శ్రీసత్యసాయి జిల్లా పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మొదటిసారిగా సోమవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రం పుట్టపర్తి సాయిఆరాం ఫంక్షన్ హాల్ నందు మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు హిందూపురం ఎంపీ బి కె పార్థసారథి పుష్పగుచ్చం ఇచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిరువురూ ఆత్మీయంగా పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోట ఆదినారాయణ తదితరులు మంత్రి సత్యప్రసాద్ కు స్వాగతం పలికారు.

## పాడి పరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోంది : ఎంపీడీవో సాయి మనోహర్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పాడి పరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేస్తుందని ఎంపీడీవో సాయి మనోహర్, మాజీ జడ్పీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, పశువైద్యాయశాఖ అధికారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో మినీ గోకులానికి భూమి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిగిచెర్ల గ్రామంలో లబ్ధిదారుడు నారాయణస్వామికి ప్రభుత్వం 1.85 లక్షలతో, ఉపాధి హామీ నిధులతో మంజూరు చేసిన మినీ గోకులం అని తెలిపారు. తొలుత భూమి పూజ నిర్వహించి, కార్యక్రమము యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే పాడి పశువుల సంరక్షణ కోసం మినీ గో కులాలు తీసుకువచ్చి సబ్సిడీతో ఉపాధి హామీ నిధులతో మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వీటిని పాడి రైతులు ఉపయోగించుకొని, సద్వినియోగం చేసుకొని పాడి పశువులతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, పశుసంవర్ధక సహాయకులు, సచివాలయం కార్యదర్శి రెడ్డమ్మ ,సిబ్బంది ,టీడీపీ నాయకులు పార్థరెడ్డి ,అజయ్ రెడ్డి, రాఘవరెడ్డి ,శేఖర్ రెడ్డి, చంద్రాయుడు ,అశోక్, కార్యకర్తలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం.. కొత్త క్రీడా పాలసీకి ఆమోదం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త క్రీడా విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కాగా ఈ కొత్త క్రీడా విధానంలో భాగంగా.. స్పోర్ట్స్ ఫర్ ఆల్) పేరుతో కొత్త క్రీడా విధానాన్ని రూపొందించారు అధికారులు సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం నాలుగు లక్ష్యాలతో క్రీడా పాలసీ రూపకల్పన చేశారు. అందులో ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2నుంచి 3శాతానికి పెంపు, ఒలింపిక్స్,ఏషియన్ గేమ్స్ విజేతల ప్రోత్సాహకం రూ.75 లక్షల నుంచి రూ.7 కోట్లకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అంతకు ముందు.. విధానంలో స్టేడియాలు, సంస్థల సహకారంతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధిపై చర్చించారు. ఇందులో ఒలింపిక్స్, ఏషియన్స్ గేమ్స్లో పతకాలు పొందేవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచాలని ప్రతిపాదించారు.

## రైతుల సమస్యలపై తహశీల్దార్ కు వినతిపత్రం



కంచిలి, మండల రిపోర్టర్ – లోళ్ళ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు ఇరవై వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి నేటికి కూడా ఆ సాయం రైతులకు అందలేదని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ ఎ. లోకనాథం, రైతుసంఘం నాయకులు ఎస్. నారాయణస్వామి అన్నారు. ఈ మేరకు రైతుల పలు సమస్యలపై కంచిలి మండల తహశీల్దార్ ఎన్ రమేష్ కుమార్ కు తన కార్యాలయంలో రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ ఎ.లోకనాథం,రైతు సంఘం నాయకులు ఎస్ నారాయణ స్వామి సోమవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం ఇంతవరకు పూర్తికాలేదని , జిల్లాలో ఇరవై ఒక్క వేలకు పైగా చెరువులు అక్రమాలకు గురై పోతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని వారన్నారు. ముప్పై రెండు మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు , ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం కాకుండా కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్లో సుమారు పన్నెండు లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారని , రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో ప్రభుత్వం ప్రకటించిన ప్రతి రైతుకు ఇరవై వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం



నల్లచెరువు, మండల రిపోర్టర్ – బావాజీ వాదులపల్లి (శుభోదయం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో రైతులకు మెరుగైన సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకు లక్షలు ఖర్చు వెచ్చించి నిర్మిస్తున్న పక్కా భవనాలు కొన్నిచోట్ల వృధా అవుతున్నాయి.ఆయా శాఖపరమైన అధికారుల నిర్లక్ష్య ధోరణి రైతుల పాలిట శాపంగా మారుతుంది.పక్కా భవనాలలో అధికారులు విధులు నిర్వహిస్తూ రైతులకు సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతోంది.మండల కేంద్రం నల్లచెరువు మేజర్ పంచాయతీలో లక్షలకు లక్షలు వెచ్చించి నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో ఇటు రైతులు, అటు అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారు.గత ప్రభుత్వంలో రైతులకు మెరుగైన సేవలు అందించాలని లక్షలకు లక్షలు ఖర్చు వెచ్చించి నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించకపోవడంతో మండల కేంద్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.మండల కేంద్రంలోని రైతులు పలు విషయాలపై రైతు భరోసా కేంద్రాలకు వచ్చి మూతపడటంతో వెనుక తిరుగుతున్నారు.రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందాల్సిన ఇన్పుట్ సబ్సిడీలు, సలహాలు సూచనలు వంటివి సైతం ఎక్కడ లభిస్తాయో తెలియక రైతులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అంతేకాకుండా రైతులు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర ఎక్కడ లభిస్తుందో తెలియక రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. రైతు భరోసా కేంద్రం గత ప్రభుత్వంలో నిర్మించిన భవనం కావడంతో పక్కా భవనం పూర్తి అయినప్పటికీ ఎందుకు ప్రారంభించలేదో అన్న అనుమానాలు మండల వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయమై సంబంధిత మండల వ్యవసాయ అధికారిని వివరణ కోరగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవనం పూర్తి అయినట్లు తమకు చెప్పలేదని, భవనంలో ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని,తమ చేతికి భవనానికి సంబంధించిన తాళాలు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు.ఇదే విషయమై సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ వివరణ కోరగా రైతు భరోసా కేంద్రంలో ఎటువంటి పనులు పెండింగ్లో లేవని,అన్ని పనులు పూర్తి అయ్యాయని, దీనికి సంబంధించిన హ్యాండ్ఓవర్ సర్టిఫికేట్ కూడా సంబంధిత వ్యవసాయ అధికారికి సమర్పించామని తెలిపారు.రైతులకు ఉపయోగపడే పక్కా భవనం పూర్తి అయిందని ఒక అధికారి చెబితే,అందులో చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని మరొక అధికారి చెప్పడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దంపాడుతోంది.ఇదే విషయమై మండల అభివృద్ధి అధికారిని వివరణ కోరగా తాను కొత్తగా వచ్చానని తమ దృష్టికి ఇంకా రాలేదని సంబంధిత ఉన్నతాధికారులు,నాయకులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఏది ఏమైనప్పటికీ లక్షలకు లక్షలు వెచ్చించి నిర్మించిన పక్కాభవనాలు ఒక వైపు అధికారుల నిర్లక్ష్యంతో,మరో వైపు నాయకులు ప్రజాప్రతినిధుల అహంకార ధోరణితో వినియోగంలోకి తీసుకురాకుండా పోవడం ఏంటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.సంబంధిత అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు స్పందించి ప్రారంభానికి నోచుకోకుండా ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## చిన్నతనంలోనే సేవా గుణం చాటిన నిఖిల్ సాయి



యాడికి, మండల రిపోర్టర్ – బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : సేవాగుణంలో తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్న నిఖిల్ సాయి తన పుట్టినరోజు సందర్భంగా కూడబెట్టిన డబ్బులతో తన తల్లి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పాఠశాలలో తన పుట్టినరోజుని ఘనంగా జరుపుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని వేములపాడు ఎం.పి.యూ.పి. పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.గాయత్రి కుమారుడు నిఖిల్ సాయి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందరికీ పలకలు, రైటింగ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్సెస్, కలర్ పెన్సిల్స్, పెన్సిల్స్, ఎరేసర్స్, మెండర్స్, స్కేల్స్ మరియు స్లేట్ పెన్సిల్స్ ను అందించడం తో పాటు, అందరికీ మంచి రుచికరమైన భోజనం పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులను ఆదుకోవాలి : సిపిఐ డిమాండ్



యర్రగొండపాలెం ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పారు. ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెంలోని సచివాలయం 1 జూనియర్ అసిస్టెంట్ గాయిత్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న వంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మన్నే సాంబశివరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకి అవగాహన కల్పించిన అధికారులు



యాడికి, మండల రిపోర్టర్ – బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో ఉన్నటువంటి ఉర్దూ స్కూల్ నందు సోమవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ పైన అవగాహన కల్పించడం జరిగింది.చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు. కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఎం.ఎల్.హెచ్.పి శ్వేతమాధురి,ఆశ కార్యకర్తలు సుజాత,వరలక్ష్మి ఉర్దూ స్కూలు హెడ్మాస్టర్ ఖాదర్ వల్లి మరియు ఉర్దు స్కూలు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది..

## రోడ్లను అద్దంలా తీర్చిదిద్దాలి : పత్తిపాటి
### ఆర్ అండ్ బీ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశం



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రోడ్ల మరమ్మతులు వేగంగా పూర్తి చేసి అద్దంలా తీర్చిదిద్దాలని ఆర్ అండ్ బీ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. సోమవారం చిలకలూరిపేటలో ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించామని, ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ఆక్సిడెంట్ జోన్లను గుర్తించి, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.860 కోట్లతో రోడ్ల మరమ్మతుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బీ డీఈ, జేసీ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఇర్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసిన ప్రత్తిపాటి




చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో, గ్రామంలో అంతర్గత రహదారులు మరియు సైడు కాలువల (డ్రైనేజీలు)నిర్మాణానికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఉదయం శంఖుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 4500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలియజేసారు.కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి తోట రాజా రమేష్,మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ,ఎంపిడిఓస్వరూపా రాణి, రంగనాథుల నాగేశ్వరరావు, పూర్ణే హనుమంతరావు, క్లస్టర్ ఇన్చార్జి ప్రసాద్ తదితరుల పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వివిధ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న 13 మందికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే అందజేశారు. 13 మందికి 8,17,306 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంలో ఆస్పత్రులకు మహర్దశ తీసుకున్నాబోతున్నామని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిలకలూరిపేటకి చెంది మామిడి వైష్ణవికి రూ.1,55,306, ఊటుకూరి లక్ష్మణ శ్రీనివాసరావుకు రూ. 81 వేలు, బొందిలి కావ్య బాయికి రూ.8 వేలు, యడవల్లికి చెందిన టీ నరేంద్రకు రూ.90 వేలు, గోరంట్లవారిపాలేనికి చెందిన నాగబైరు శివ రామ్ ప్రసాద్ కు రూ.25 వేలు, వేలూరుకు చెందిన షేక్ జలీల్ రూ.1.25 లక్షలు, బొప్పూడికి చెందిన బొప్పూడి వెంకట నాగేంద్ర కుమార్ కు రూ.65 వేలు, పసుమర్రుకు చెందిన వడ్లమూడి రమాదేవికి రూ.37,378, పోతవరానికి చెందిన షేక్ లింగంగుంట్ల జైనాబీకి రూ.37,378, యడ్లపాడు మండలం సొలసకు చెందిన తడిగిరి నాగేశ్వరరావుకు రూ.66,586, కొండవీడుకు చెందిన దరణాసి హెబెల్ కు 20 వేలు, నాదెండ్ల మండలం గ్రంథి సంగీత లక్ష్మికి రూ.23,400, నల్లమోతు సత్యనారాయణకు 85 వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి అందజేశారు.

## ప్రజలకు ఉచిత విద్యుత్తును అందించేందుకే ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలియోజన




కావలి, (శుభోదయం న్యూస్): ప్రజలకుఉచితవిద్యుత్తునుఅందించేందుకే ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలియోజన పథకాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని,ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చెప్పారు. కావలిపట్టణంలోని తుమ్మలపెంట రోడ్ లోని స్పందన ఫంక్షన్ హాల్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన "అనే పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు పొందే ప్రయోజనాలను వివరించే అవగాహనకార్యక్రమంలో ముఖ్య అతిథిగాకావలిశాసనసభ్యులు దగుమాటివెంకటక్రిష్ణారెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగా అక్కడ సోలార్ ఏజెన్సీవారు ఏర్పాటుచేసినపలు




పరికరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమానికిహాజరైనఎమ్మెల్యేకు విద్యుత్ అధికారులు పుష్పగుచ్ఛములుఇచ్చి శాలువాలుకప్పి ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులుసకాలంలోచెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రజలను విద్యుత్తుబిల్లులబారినుండి విముక్తికలిగించేందుకే ఈ పథకాన్నిప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మనకిదగ్గరలోని రామాయపట్నంలో 24 కోట్ల రూపాయలతో సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామనితెలిపారు. సోలార్ వినియోగించడంవల్ల ప్రమాదాలతోపాటు,కాలుష్యాన్ని నివారించవచ్చునిఅన్నారు.వినియోగదారులు సోలార్ విద్యుత్ ను వినియోగించుకొని ఉచిత కరెంటునుపొందడంతోపాటు మీవద్దనిలువచేసుకున్న కరెంటునుప్రభుత్వానికి అమ్ముకోవచ్చునిఆయన తెలిపారు. ఈ సోలార్ సిస్టం బిగించుకునేందుకు ప్రభుత్వం నుంచి 20 శాతంసబ్సిడీ లభిస్తుందన్నారు. అంతేకాకుండా సోలార్ కొనుగోలుదారులకు బ్యాంకులు 80 శాతంరుణాలను మంజూరుచేస్తుందన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఉచితంగా విద్యుత్తును పొందాలనుకుంటే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పై కార్యక్రమంలో టిడిపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధ పర్యవేక్షణ కమిటీ ఎన్నిక




నల్లచెరువు, మండల రిపోర్టర్ – బావాజీ వాదులపల్లి (శుభోదయం న్యూస్): బాల్య వివాహ పర్యవేక్షణ కమిటీని మండల కేంద్రంలోని సచివాలయం–1 పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రతిష్టంగా అమలు చేయుటకు జీవో ఎంఎస్ నెంబర్ 13,31 ద్వారా కొన్ని నియమాలను రూపొందించిందన్నారు.ఈ నియమాల ప్రకారం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సత్య సాయి జిల్లా పెనుగొండకు చెందిన సమత స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో గ్రామ సచివాలయంలో పంచాయతీ స్థాయి బాల్య వివాహ నిషేధ పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ అధ్యక్షునిగాను,మహిళా పోలీస్ కన్వీనర్ గాను,పంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లేక ఉపాధ్యాయులు,స్వయం సహాయక సంఘం నుండి ఒక నెంబరు, పంచాయతీ మహిళా వార్డు మెంబరు, ఏఎన్ఎం, సమతా స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రతినిధి ఒకరు, బాలికల నుంచి ఒకరు అంగన్వాడి వర్కర్లు, తదితరులతో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చేయవలసిన పనులు బాధ్యతలు గురించి వివరించారు, బాల్య వివాహ నిషేధంపై ఈ కమిటీ బాధ్యతలు చేపడుతుందన్నారు.బాల్య వివాహాలు లేని గ్రామాలుగా కమిటీలోని ప్రతి ఒక్క సభ్యులు కృషి చేయాలన్నారు.అనంతరం సమతా స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ నాయుడు,ఐసిడిఎస్ సూపర్వైజర్ రఫీ మున్నిషా, బాల్యవివాహాల నిషేధం బాలికల భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడంలో బాల్య వివాహాల నిషేధం ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతినెల ప్రజలకు, తల్లిదండ్రులకు, పాఠశాలల్లో,కళాశాలలో నిరంతరం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి వాటర్ ప్లాంట్లో క్లోరిన్ శాతం పరిశీలన




నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని చెవిటివారి పల్లి గ్రామంలో సత్యసాయి వాటర్ ప్లాంట్ నందు సిహెచ్ రామచంద్రారెడ్డి సోమవారం క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యసాయి మంచినీటి పథకం వాటర్ ప్లాంట్ నుంచి వచ్చే మంచినీటిలో క్లోరిన్ శాతం ఎంత ఉంది,నీటిలో బ్యాక్టీరియా ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా వాటర్ ప్లాంట్ లోనీ నీటిలో 1.00 పి పి యం క్లోరిన్ శాతం ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం నీటిలో బ్యాక్టీరియా ఉన్నదా లేదా అనే పరీక్షను వాటర్ టెస్టింగ్ ద్వారా ఎంఎల్ హెచ్పి శ్రావణి పరీక్షను పరిశీలించారు.ఈ నీటిలో ఎటువంటి బ్యాక్టీరియా లేదని క్లోరిన్ శాతం 1.00 పి పి యం ఉండటంతో ఇవి మంచి నీదేనని నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రెడ్డమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి,ఆశా కార్యకర్త స్వర్ణ, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారు మ్రోగిన నిత్య పూజ కోన



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామపంచాయతీ లంకమల్ల అడవుల్లో వెలసిన నిత్యపూజేశ్వర కోనకు శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక సోమవారం సందర్భంగా శివ భక్తులు శివ దర్శనానికి పోటెత్తారు వృద్ధులు మహిళలు యువకులు పంచలింగాల వద్ద నుండి కాలి బాటన నడుచుకుంటూ శివ పార్వతుల దర్శనం చేసుకున్నారు, రుద్రాభిషేకం, కుంకుమార్చన, మహా,నివేదన, మంగళ హారతి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు స్వామివారి దర్శనానికి ఉమ్మడి కడప జిల్లా పలు మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు మార్గమధ్యంలో భక్తులకు ఎటువంటి ఆటకం లేకుండా సిద్ధవటం మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో మోహన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఎస్ జనార్ధన్,ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## అక్షరాస్యతపై అవగాహన సదస్సు



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ఆర్థిక అక్షరస్యతలో భాగంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిద్ధవటం మరియు యస్. రాజంపేటలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖాతాదారులు అందరూ పొదుపు అలవాటు చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ మేనేజర్ గంగాదేవి తెలిపారు. బ్యాంక్ నందు గల వివిధ డిపాజిట్ పథకాల గురించి తెలియజేశారు. ప్రగతి త్రివేణి డిపాజిట్ పథకం గురించి వివరించారు. కళాకారులు బ్యాంక్ లో గల వివిధ ఇన్సూరెన్స్ స్కీముల గురించి తెలియజేశారు%ఇ%. అందరూ %ూవీజీజీఏ% మరియు %ూవీూఏ% పాలసీలు తీసుకోవాలని వాటి ఉపయోగాలు వివరించారు.

## మరపురాని పూర్వ విద్యార్థుల స్నేహబంధం




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్ ) గత 25 సంవత్సరాల క్రితం సెంట్రల్ హై స్కూల్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు సాయంత్రం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థులంతా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా మాధరవేణ కొమురయ్య తో పాటు మిగతా ఉపాధ్యాయులను పుష్ప వర్షంతో స్వాగతిస్తూ సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల క్రితం 1999-2000 సంవత్సరంలో గురువులు నేర్పిన విద్యాబుద్ధులతో ఈరోజు మేము ఎంతో ఉన్నత శిఖరాలకు చేరడానికి పాఠశాల ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులే తమ భవిష్యత్తుకు బాసటగా నిలిచాయని కొనియాడారు. విద్యార్థులంతా ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగంతో గత జ్ఞాపకాలను ఆనాటి మధుర క్షణాలను నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి వారు ఏ స్థాయిలో ఎదిగి ఉన్న స్నేహం అనే మాటకు వచ్చేసరికి మేమంతా సమానులమే అనే నినాదాన్ని చాటి చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇంకా ఇలాంటి ఆత్మీయ సమ్మేనాలను నిర్వహించుకుంటూ తమలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా.. ఒకరికొకరు తోడు నీడై నిలవాలని వారంతా కలిసి ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులంతా ఆట పాటలతో సరదాగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వారి గౌరవ ప్రియ గురువులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామకృష్ణ, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజు, ఆంగ్ల శాస్త్ర ఉపాధ్యాయులు ప్రకాష్, కిషన్, అశోక్, శ్రీధర్ తో పాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితులు స్నేహితురాలు లక్ష్మీ శైలజ, కె.కవిత, నాగమల్లేశ్వరి, దుర్గా, సిహెచ్.సుమలత, మంగ, శారద, జె.సరళ, వసంతలతో పాటు బత్తుల శ్రీనివాస్, ఎస్.నగేష్, కే.శ్రీనివాస్, పి.వంశీకృష్ణ, కే.కనక స్వామి, రవీందర్, కే.మనోహర్, ఏ.నాగరాజు, పి.లక్ష్మీనారాయణ గౌడ్, ఓ.సతీష్, పి.గురుమూర్తి, ఈ.వేణు, జి.సదానందం, టి.శ్రీనివాస్, సిహెచ్.వేణు, ఎన్.రాజేంద్రప్రసాద్, పి.తిరుపతి ఏ.శ్యాంసుందర్, ఏ.తిరుపతి, సిహెచ్.గోపాల్, కమలాకర్, సురేష్, ఓ.సంపత్, జక్కుల సతీష్, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



తనకల్లు, మండల రిపోర్టర్ - రవీంద్ర (శుభోదయం న్యూస్ ): తనకల్లు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతూ ఉంది.ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని తీసుకోవాలనీ కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ గోవింద వారి పల్లి బూత్ కన్వీనర్ శంకరప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన సభ్యత నమోదు వంద రూపాయలు ఇచ్చి ప్రమాద బీమా సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ మాట్లాడుతూ చనిపోయిన ప్రతి ఒక్కరికి మట్టి ఖర్చులు కింద పదివేల రూపాయలు యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టారు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శంకరప్ప జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున మీ రాశి వేమ నారాయణ కిషోర్ గౌడ్ పీజీ శ్రీనివాసులు మల్లయ్య తిమ్మరాజు అజయ్ కుమార్ నవీన్ రమణమ్మ మహేశ్వరి శ్యామలమ్మ సరోజమ్మ శారద మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు

## చట్టంలోని ప్రమాణాలకు అనుగుణంగా స్కాన్ సెంటర్లు నడపాలి : ఆర్డీవో మహేష్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలో అన్ని స్కాన్ సెంటర్లు తప్పనిసరిగా చట్టంలోని ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు నడుపుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో బిసి అండ్ పి ఎన్ డి వై అడ్వైజరీ కమిటీ సమావేశమును నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ పట్టణంలోని స్కాన్ సెంటర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా లింగ నిర్ధారణ చేయరాదని వారు హెచ్చరించడం జరిగింది అని తెలిపారు. స్కాన్ సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇందులో వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ, పోలీసు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని తెలిపారు. అనుమానిత సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని తెలిపారు. చట్టంపై ప్రజల్లో, స్థానిక సంస్థలు, విద్యార్థులు మొదలగు వారిని పూర్తిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియా సల్మాన్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి, చిన్న పిల్లల డాక్టర్ వెంకటేశ్వర్లు డిబిసి ఆఫీసర్ డాక్టర్ అనురాధ వైద్యాధికారి డాక్టర్ సురేష్ నాయక్ 2 టౌన్ సిఐ రెడ్డప్ప రెడ్ క్రాస్ సొసైటీ సత్య నిర్ధారన్, రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, హెల్త్ ఎడ్యుకేటర్ సుశీలమ్మ, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
# జిల్లా ఇన్చార్జి రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్




శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో - పోతులయ్య (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలు అనుగుణంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయ సహకారాలతో ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాలలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖలు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని మీకోసం సమావేశ భవనంలో ఇన్చార్జ్ మంత్రిగా తొలిసారి హాజరై జిల్లా ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ టీ.ఎస్. చేతన్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె.పార్థసారథి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ఎస్ రాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్ఓ విజయసారథి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగింది. అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయా శాఖ అధికారులు కర్తవ్య, నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందేలా ఆయా శాఖలు పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజలకు



చేరువుగా అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని తపన పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాల మేరకు ప్రజలకు సుపరిపాలన అందించాలని మంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి ఆయా శాఖల లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అంతకుముందు మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సమీక్ష సమావేశాలకు హాజరయ్యే ఆయా శాఖాధికారులు సమగ్ర సమాచార నివేదికలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా వృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న సీఎం చంద్రబాబు అని కొనియాడారు.

### 150 రోజుల్లో 150 మంచి పనులు

మెగా డీఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు సంతకం చేశారని అన్నారు. ఒకటో తారీఖున లబ్దిదారుల ఇంటి వద్దకే పెంచిన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని మంత్రి అన్నారు. రూ.50 పట్టణ ప్రాంతాల్లోఅన్నాక్యాంటీన్లలోభోజనంపెడుతున్నామని, 150 రోజుల్లో రోజుకు ఒక మంచిపని చేసేలా మంచి పథకాలు అందించారని అన్నారు. గత ప్రభుత్వం లో రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ప్రపంచం మొత్త ఇప్పుడు ఏపీ వైపు చూస్తున్నాయని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 తో సీఎం ముందుకు వెళ్తున్నారని అన్నారు.ప్రజల కోసం ఉచిత ఇసుక ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చినట్లు మంత్రి అనగాని చెప్పారు. సీనేరేజి కూడా తీసేశారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. పేదలు ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోఅపారమైన ఖనిజ సంపద నిల్వ ఉన్నదని తెలిపారు. నా నియోజకవర్గ ఎలాగ అభివృద్ధి చేయుచున్నాను అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లాను అభివృద్ధి చేస్తానని తెలిపారు, జిల్లాలో పెండింగ్ ఉన్న బిల్లులన్నీ సుమారు 97 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయి వాటిని చెల్లించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మన అందరం కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ లు మాట్లాడుతూ చాలామంది అధికారులు మీ మీ శాఖలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, త్వరలో జరిగే సమావేశాలలో మీ మీ శాఖలలో మంచి పట్టు సాధించాలని పేర్కొన్నారు.అజెండలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను సమగ్రంగా పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో తిరిగి సంబంధించిన అంశాలపై ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి త్వరితగతిన చర్యలు చేపట్టడం జరుగుతుందని అందరం కలిసికట్టుగా పని చేసి జిల్లాని ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేద్దామని పేర్కొన్నారుపార్లమెంట్ సభ్యులు బి.కె. పార్థసారథి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అన్ని శాఖలలో పెండింగ్ లో ఉన్న వివరాలు తెలపాలని పలు శాఖ అధికారులను కోరారు. అలాగే జిల్లాలో గత ఐదు సంవత్సరకాలంలో జరిగిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఉన్నందున వాటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రిని కోరారు. జిల్లాలో బిందు సేద్యం ద్వారా రైతులకు నాణ్యమైన వస్తువులనుఅందజేయాలని తెలిపారు.మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతమని ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఉన్నందున వాటిని సత్వరమే భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి మంత్రిని కోరారు. అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి తన నియోజకవర్గంలో లో వోల్టేజి సమస్య ఉందని గత నాలుగు సంవత్సర కాలంగా రైతులు ట్రాన్స్ఫార్మర్ల కొరకు డబ్బులు చెల్లించినప్పటికీ ఇప్పటికీ సరఫరా కాలేదని ఈ అంశంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని తెలిపారు.పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో హౌసింగ్ టిడ్కో కు సంబంధించిన సమస్యలున్న కారణంగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, రమేష్, ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ
## 20వేల రూపాయలను వెంటనే రైతులకు అందించాలి

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘము డిమాండ్




యాడికి మండల రిపోర్టర్- బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండలవ్యాప్తంగా అన్న దాతలకు పెట్టుబడి రాయితీ అన్నదాత సుఖీభవ 20వేల రూపాయలను వెంటనే రైతులకు అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేస్తూ యాడికి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ అన్ని రకముల పంటలు రైతన్నలు సాగుచేశారు. వర్షాభావ పరిస్థితుల వలన చీడపీడలతో పంటలు దెబ్బతిన్నాయి. దానివల్ల రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు .రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర నుండి అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు.అందువల్ల రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక పక్క పంటలు పెట్టుబడులు రాని పరిస్థితి ,ఆరకోర పండినపంటలు గిట్టుబాటు ధర లేక మరో పక్క కుటుంబాల పోషణ భారమై రైతులు ఆత్మహత్యల వైపు మారుతున్నారు. అందుకే రైతాంగాన్ని ఆదుకోవాలంటే ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్నదాత సుఖీభవ 20,000వేల మొత్తాన్ని వెంటనే రైతులకి అందించాలి అని,రైతులు తీసుకున్న రుణాలు అన్నిటిని మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలి అని, కావున తక్షణమే రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీరాములు, ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు రైతు సంఘం నాయకులు ఆదినారాయణ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, బండారు రాఘవ, కుళాయి రెడ్డి, వెంకటస్వామి, ఆంజనేయులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు...

## భగవాన్ శ్రీసత్యసాయిబాబా
## సమాధిని దర్శించుకున్న ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్

సన్మానించిన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రత్నాకర్



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో - పోతులయ్య, (శుభోదయం న్యూస్ ): శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి సమాధిని జిల్లా ఇన్చార్జ్ ,రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ దర్శించుకున్నారు. సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని ప్రసాద్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ,హిందూపురం ఎం పి బికె పార్థసారథి,మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి,ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి,జిల్లాటిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప,జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ లతో కల్సి సత్యసాయిబాబా సమాధిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రత్నాకర్ మంత్రులు సత్యప్రసాద్ ,సవితమ్మ,ఎం పి బికే పార్థసారథి,మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి,ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి లను చాలువకప్పి సన్మానించారు.



## యోగ పోటీల్లో సత్తా చాటిన సింగరాయకొండ విద్యార్థులు!




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు అండర్ 19 విభాగములో రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 28,29 తేదీలలో నిర్వహించిన 68వ యోగ పోటీలలో ప్రకాశం జిల్లా సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టీం ఏ . దేవ శ్రీ తన్వి .. ఎం . గౌరీ... షేక్ తస్మిన్... వై .ముకుంద శ్రావ్య... బి .పూజిత అనే విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించారు. అలాగే అండర్ 19 విభాగములో యోగాలో వ్యక్తిగత విభాగంలో ఏ .దేవశ్రీ తన్వి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు... అదే వ్యక్తిగత విభాగంలో యోగాలో నేషనల్ కి స్టాండ్ బైగా ఎం . గౌరీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్కే మహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని లను పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు. అలాగే విద్యార్థినులను ఈ స్థాయికి తీసుకువచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని ఎల్ . లావణ్యను ప్రధాన ఉపాధ్యాయిని మరియు ఇతర సిబ్బంది అభినందించారు.

## ఉమెన్స్ రైట్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులుగా పవన్




టేక్మాల్, మండలం రిపోర్టర్ - కృష్ణ (శుభోదయం న్యూస్): ఉమెన్స్ రైట్స్ ఫెడరేషన్ టేక్మాల్ మండల అధ్యక్షులుగా పవన్ గారిని నియమించారు మహాసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ టేక్మాల్ మండలం సాలోజి పల్లి గ్రామానికి చెందిన కొడపాక పవన్ గారిని నియమిస్తూ మెదక్ పట్టణంలో శాలువతో సన్మానిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మండలంలో ఎక్కడ ఏ సమస్యలు జరిగిన వెంబడే ఉమెన్ రైట్స్ ఫెడరేషన్ స్పందిస్తుందని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్. ఆల్ ఇండియా రీజినల్ డైరెక్టర్ రాంబాబు. అంజలి మెదక్ జిల్లా అధ్యక్షులు నర్సింలు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ కు గజమాలతో స్వాగతం పలికిన మంత్రి సవితమ్మ





శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ):జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్య ప్రసాద్ మొదటి సారిగా ఇంచార్జి మంత్రి హొదా లో సోమవారం శ్రీసత్యసాయిజిల్లా పర్యటన విచ్చేసిన సందర్భంగా పెనుకొండలోని బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ఇంటికి వచ్చారు.ఈసందర్భంగా మంత్రి సవితమ్మ భారీ గజమాలతో స్వాగతం పలికి పూలజల్లు కురిపించారు.మంత్రి సత్యప్రసాద్ మంత్రి సవితమ్మ ఇంటిలో అల్పాహారం చేసి పుట్టపర్తికి వెళ్లారు.ఈకార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, నియోజకవర్గం పరిశీలకులు నరసింహరావు నియోజకవర్గంలోని కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# మాజీ సర్పంచులు అరెస్ట్......

## పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయండి : మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్): పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుకు హైదరాబాద్ వెళ్లకుండా దోమ మండల పరిదిలోని పలువురు సర్పంచులను దోమ పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం పెడింగ్ లలో ఉన్న బాకాయిలు చెల్లించి నూతన సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుకు హైదరాబాద్ వెళ్లకుండా దోమ మండల పరిదిలోని పలువురు సర్పంచులను దోమ పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం పెడింగ్ లలో ఉన్న బాకాయిలు చెల్లించి నూతన సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు తమ పదవి కాలంలో అప్పులు చేసి అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులను ప్రభుత్వం రిలీజ్ చేసి అప్పుల పాలు అయినా సర్పంచులను ఆదుకోవాలని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ లకు బకాయిలను విడతల వారీగా చెల్లించాలని, ఇటీవల రాష్ట్ర అత్యున్నత నాయస్థానం కూడా తీర్పు చెప్పిన విషయాన్నీ రాజిరెడ్డి గుర్తు చేసారు. రాష్ట్ర రాజధానిలో నిరసన కార్యక్రమాలు అడ్డుకుంటున్న ప్రభుత్వం బకాయిలను కొంత కొంత మేరకు ప్రతి నెల విడుదల చేయాలనీ రాజిరెడ్డి సూచించారు. చాలా మంది సర్పంచ్ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీల సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు తమ పదవి కాలంలో అప్పులు చేసి అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులను ప్రభుత్వం రిలీజ్ చేసి అప్పుల పాలు అయినా సర్పంచులను ఆదుకోవాలని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ లకు బకాయిలను విడతల వారీగా చెల్లించాలని, ఇటీవల రాష్ట్ర అత్యున్నత నాయస్థానం కూడా తీర్పు చెప్పిన విషయాన్నీ రాజిరెడ్డి గుర్తు చేసారు. రాష్ట్ర రాజధానిలో నిరసన కార్యక్రమాలు అడ్డుకుంటున్న ప్రభుత్వం బకాయిలను కొంత కొంత మేరకు ప్రతి నెల విడుదల చేయాలనీ రాజిరెడ్డి సూచించారు. చాలా మంది సర్పంచ్ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీల సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు..

## నూతన గ్రూహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే....



దోమ, (శుభోదయం న్యూస్): దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన పిల్లి పోచయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేశం, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి, నాయకులు సంతోష్,రాములు,నర్సింలు, వి 5 రిపోటర్ సురేష్,నందయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ 5.0 కోసం ఐఓటి ఎనేబుల్డ్ సర్వర్ టెక్నాలజీ అంశం మీద అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం



హైదరాబాద్, శుభోదయం న్యూస్): సిబిఐటిలోని ఈసిఈ విభాగ ఆధ్వర్యం లో పరిశ్రమ 5.0 కోసం ఐఓటి ఎనేబుల్డ్ సర్వర్ టెక్నాలజీ అంశం మీద అటల్ అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైనది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎ. సుప్రజా రెడ్డి ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం ఈ నెల 9వ తారీకు వరకు జరుగుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ ఐ టి హైదరాబాద్, ఐ ఐ టి రూర్కే, ఎన్ ఐ టి వరంగల్, బిట్స్ హైదరాబాద్ మరియు పరిశ్రమలైన సిలికాన్ లాబ్స్, ఎఎఐ, ఎ ఎమ్ డి మరియు ఆర్ సి ఐ నుండి విశిష్ట వక్తలు విచేస్తున్నారని తెలిపారు. ఈ రోజు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రొఫెసర్ పి. శ్రీహరి రావు టెట్రా పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు పరిశ్రమ 5.0ని నిర్మించడానికి %×శీ% మరియు సెన్సార్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. "ఐఓటి సెన్సార్ అప్లికేషన్‌ల కోసం సి ఎమ్ ఓ ఎస్ ఎ ఎఫ్ ఈ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌ల రూపకల్పన" అనే అంశంపై ఆయన ప్రసంగం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు గారు ప్రసంగిస్తూ పరిశ్రమ 5.0 నిర్మాణానికి ఐఓటీ, సెన్సార్ టెక్నాలజీ పరిజ్ఞానం చాలా ముఖ్యమన్నారు. సిబిఐటి ఆర్ అండ్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ డి కృష్ణారెడ్డి ఐ ఓ టి లో గల పరిశోధన అంశాలు గురుంచి వివరించారు. ఇంచార్జి విభాగాధిపతి ఈసిఈ విభాగం ప్రొఫెసర్ నరహరి శాస్త్రి గారు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమంలో వివిధ విద్యాలయాల నుంచి 50 మంది పాల్గొంటున్నారుని తెలియపరు. అనంతరం చివరగా ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

## డిప్యూటీ సీఎం ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ):- హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ బిల్స్‌ను త్వరగా విడుదల చేయాలని, డిప్యూటీ సీఎం గారిని కోరుతూ వినతి పత్రం అందచేయడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సిద్ధం చేశామని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ విషయాలకు సానుకూలంగా స్పందించారు.

## పోతుకుంట చెరువుకు పూజలు నిర్వహించిన...... చిలకం మధుసూదన్ రెడ్డి, పరిటాల శ్రీరామ్.



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు ధర్మవరం పట్టణంలోని చెరువుతోపాటు పోతుకుంట చెరువు కూడా పూర్తిగా నిండి మరువ పారు తున్నది. ఈ సందర్భంగా పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా అక్కడికి చేరుకొని పూజలు నిర్వహించుకుంటూ, ఉల్లాసమైన సమయాన్ని గడుపుతున్నారు. ఇందులో భాగంగా పోతుకుంట చెరువు వద్దకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకం మధుసూదన్ రెడ్డి. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చేరుకొని చెరువుకు ప్రత్యేక పూజలను నిర్వహించడంతోపాటు జల హారతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అత్యధిక వర్షాలు కురవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టణంలో కూడా చెరువులు పూర్తిగా నిండడం, రైతులు పంట వేసుకోవడానికి అవకాశం వచ్చిందని తెలిపారు. గతంలో చెరువులు నిండిన కూడా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఒక చుక్క నీరు కూడా రైతులకు ఇవ్వకపోవడం, రైతులు పంటలు వేసుకోకపోవడంతో తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం రైతుల విషయంపై కూడా ఎంతో కృషి చేస్తుందని, తప్పకుండా ఆ రైతుల సమస్యలను తీరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీతారామ సేవా సమితి చేయూత..!

### 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు వితరణ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన గొడుగు శకుంతల కుమారుడు కుమార్ కుటుంబానికి సోమవారం సీతారామ సేవా సమితి సభ్యులు చేయూతను అందించారు. గత కొద్దిరోజులుగా గొడుగు శకుంతల, ఆమె కుమారుడు కుమార్ ఇద్దరికీ కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎలాంటి పనులు చేసుకోకుండా ఇంటికే పరిమితం కావడంతో ఇల్లు గడవడం ఇబ్బందిగా మారింది. ఈ విషయం తెలుసుకున్న సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సేవా సమితి సభ్యులతో కలిసి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించగా, బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, మెడగొని స్వప్న, గాదం సరిత లక్ష్మి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులు ముందస్తు అరెస్ట్



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు వెచ్చించిన నిధులని పెండింగ్ బిల్లుల రూపంలో చెల్లించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నించే కార్యక్రమంలో



భాగంగా సర్పంచులు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈసమావేశానికి హాజరు కావడానికి హైదరాబాద్ వెళ్లిన గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం ని కొండాపూర్ లోని వారి స్వగృహంలో సోమవారం ఉదయం పోలీస్ లు గృహ నిర్బంధం చేశారు. అనంతరం గచ్చిబౌలి ఠాణా కి తరలించారు. కాగా పాపన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ని ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ లని మండల భారాస నాయకులు బాబాగౌడ్,సొంగ దుర్గయ్య తీవ్రంగా ఖండించారు

## ప్రభుత్వాలు మారిన తీరని విద్యార్థుల బాధలు



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షతన వహించగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా నిర్మాణ బాధ్యులు తాంద్ర సదానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాడు పీసీసీ అధ్యక్షుని హొదాలో చెప్పిన మాటలకు నేడు ముఖ్యమంత్రిగా చేస్తున్న విధానాలకు పొంతన లేదని, గడిచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని. వారి వైఖరి కారణంగా విద్యార్థి, యువత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రభుత్వ విద్యారంగాన్నికాపాడుకోవచ్చు అనే భావనతో కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశారని, కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకులవలె వ్యవహరిస్తుందని విద్యకు బడ్జెట్ లో 15% నిధులు ఇస్తామని చెప్పి 7% నిధులే ఇచ్చారని, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక, చాల పాఠశాలల్లోమూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేని పరిస్థితిలో ఉన్నాయి. వర్షాలు పడితే కూలిపోయే శిథిలావస్థలో ఉన్నాయి. సాంఘిక, సంక్షేమ, గురుకులాల ఉన్న విద్యార్థులు సమస్యలు వర్ణనాతీతం. ఇటీవలి కాలంలో విద్యార్థులే స్వచ్ఛందంగా ధర్నాలు, నిరసనలుతెలియజేస్తున్నారని అయిన కూడా అధికారుల్లో చలనం లేదు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సులు పూర్తయిన ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లాలన్న కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్సమెంట్ నిధులపై ఆధారపడి నడిచే కళాశాలల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల బడ్జెట్లో కూడా విశ్వవిద్యాలయాలకు సరిపడా నిధులు కేటయించకుండా , టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నరన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న కనీసం విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరు. స్వయంగా గత ప్రభుత్వంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులను కలవడానికి అనాడు వెళ్లారు. కానీ నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై వెంటనే సమీక్ష నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. లేని యెడల విద్యార్థులను సమీకరించి సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఆఫీస్ బేరర్స్ మాతంగి సాగర్, శివరామకృష్ణ, శ్రీవర్ధన్,అభిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న రాధాకృష్ణని సన్మానించిన కార్మికులు ఉద్యోగులు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) సోమవారం రోజున సింగరేణి ఆర్జీ3 ఓసిపి 1సైట్ ఆఫీస్ నందు ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితులలో మూతపడుతున్న స్థితి నుంచి 30 సంవత్సరాల జీవితకాలం పెంచే స్థితికి తీసుకువచ్చిన ఘనత జీఎం ఎస్టేట్స్ గా పదోన్నతిపై కొత్తగూడెం వెళుతున్న గని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణదే నని కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. 2001 జూలై నెలలో ప్రాజెక్టు అధికారిగా వచ్చి నాలుగు సంవత్సరాల నాలుగు నెలల కాలం పాటు సుదీర్ఘంగా పనిచేసి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ఫాల్ట్ ఏరియాలో దాగి ఉన్న బొగ్గు నిల్వలు వెలికి తీసి వార్షిక లక్ష్యానికి మించి అధిక ఉత్పత్తిని అందించే ప్రణాళికలతో గనిని నడిపి, ప్రతియేడు ఉత్తమ గనిగా అవార్డులతోపాటు, ఈ మధ్యనే 5 స్టార్ రేటింగ్ అవార్డుతో ఓసి1 గనితో పాటు సింగరేణి పేరును దేశంలో చాటిన ఘనత రాధాకృష్ణదే కొనియాడారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు గనిలో అత్యధిక పొడవు లైట్ వెహికల్ దారిని తయారు చేపించి, పైనుంచి పని ప్రదేశము ఫేస్ వరకు రాత్రి వేళలో చీకటి లేకుండా వెలుతురు ఏర్పాట్లు చేపించడంతోపాటు, వర్షాభావంతో నిండిన సంపులోని నీళ్లను తోడే ప్రక్రియ, అధిక వేడి గ్యాస్ తో కలిగి ఉన్న బొగ్గు నిలువలను సమర్థవంతంగా సురక్షితంగా వెలికి తీసే ప్రయత్నంలో తన అనుభవ చాతుర్యంతో గనిని నడిపి లక్ష్యానికి మించి అధిక ఉత్పత్తి సాధనలో గనికి మంచి పేరు సాధించిన ఘనత రాధాకృష్ణదే అని కొనియాడారు. అనంతరం రాధాకృష్ణని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని శాలువాలు, మెమెంటోలు అందిస్తూ, స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతఈ సందర్భంగా మాట్లాడుతూ రాధాకృష్ణ విధి నిర్వహణలో నాకున్న పరిజ్ఞానంతో క్లిష్ట పరిస్థితుల్లో బావి నడుపుటకు సహకరించిన ఉద్యోగులందరికీ మనస్ఫూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజరు ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి శ్రీనివాసరావు, సంక్షేమ అధికారులు సునీల్ ప్రసాద్, సాయి కృష్ణ, యూనియన్ నాయకులు డిటి రావు వెంకటస్వామి, శ్రీనివాసరావు ప్రభాకర్ రెడ్డి, కొలిపాక సారయ్య, సాంబయ్య, చంద్రయ్య, రవికుమార్, పెద్ది సమ్మయ్య, ఆకుల మల్లయ్య కిషన్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యారవి షరీఫ్ ఫాతిహాఖాని వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖనిలోని 5 ఇంక్లైన్ ఏరియాలోని మదీనా మస్జిద్ లో మదీనా యూత్ ఆధ్వర్యంలో గ్యారవి షరీఫ్ ఫాతిహాఖాని, లంగర్ - ఎ - గౌస్ - ఆజాం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ లు మరియు కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు మరియు ఇతర మస్జిద్ ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజంలో మరియు దేశంలో శాంతి సమరస్యత వెల్లి విరియాలని, అందరం అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తూ.. ధువ చేసినారు. ( ప్రార్థించారు).

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధిగా దాసరి తిరుపతి



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం లోకి పెద్దపల్లి జిల్లా పట్టణానికి చెందిన పద్మశాలి నాయకులు సోషల్ మీడియా వారియర్ సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన గౌ" శ్రీ దాసరి తిరుపతిలి గారిని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాపోలు వీర మోహన్ గారి ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నాను. ఈ నియామకం తక్షణ అమలులోకి వస్తుంది. పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ మీకు హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు.

## సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించండి : ఎంపీడీవో మహేష్ బాబు



దోమ, (శుభోదయం న్యూస్): రైతు వేదిక నందు సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం మండలంలోని ఉపాధ్యాయులను ఎన్యరేటర్లుగా నియమించి వారికి ఈరోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు 94 మంది ఎన్మారేటర్లుగా 31 మంది రిజర్వ్ సిబ్బందిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనినారు. మరియు 11 మంది సూపర్వైజర్లుగా శిక్షణలో పాల్గొనేవారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, తాసిల్దార్ పురుషోత్తం, ఎంఈఓ వెంకట్ నాయక్ , ఎంపీఓ సోమలింగం, ఏవో ప్రభాకర్, ఏపీవో దస్తయ్య, డిటి నరసింహ, రెవిన్ ఇన్స్పెక్టర్లు మరియు మండల లోని ఉపాధ్యాయులు పాల్గొనినారు.

## హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులుగా పవన్



టేక్మాల్, మండలం రిపోర్టర్ - కృష్ణ (శుభోదయం న్యూస్): హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ టేక్మాల్ మండల అధ్యక్షులుగా పవన్ గారిని నియమించారు మహాసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ టేక్మాల్ మండలం సాలోజి పల్లి గ్రామానికి చెందిన కొడపాక పవన్ గారిని నియమిస్తూ మెదక్ పట్టణంలో శాలువతో సన్మానిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మండలంలో ఎక్కడ ఏ సమస్యలు జరిగిన వెంబడే హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ స్పందిస్తుందని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్. ఆల్ ఇండియా రీజినల్ డైరెక్టర్ రాంబాబు. అంజలి మెదక్ జిల్లా అధ్యక్షులు నర్సింలు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పార్టీలు పెట్టేవారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు

### సీఎం స్టాలిన్ మండిపాటు



చెన్నై : తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ తాజాగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు. డిఎంకె ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకె ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారికి సమాధానాలిచ్చి మా సమాయన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ : మంత్రి సీతక్క



**హైదరాబాద్, :** సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మంత్రి సీతక్క భేటీ అయ్యారు. అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే చీరలు ఇవ్వాలని నిర్ణయించాం . మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ అంగన్వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తాం. రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం అవుతుంది. ఈరోజు ఆర్దిక మంత్రి భట్టి విక్రమార్కతో చర్చించాం. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది రోజుల్లో జీవో వస్తుంది. అంగన్వాడి సమస్యలను ప్రయారిటీ గా పరిష్కరిస్తున్నాం. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తాం. అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం. మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయి. క్రష్ లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. క్రష్ లతో అంగన్వాడి సిబ్బందికి ఇబ్బందులు లేవు. అంగన్వాడీలకు అనుబంధంగా క్రష్ లను కొనసాగిస్తాం . అంగన్వాడి సిబ్బంది అంతా చిత్తశుద్ధితో పనిచేయండి అని సూచించారు. ఇక మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని చెప్పారు అంగన్వాడీ టీచర్లు.

# చైనా ఆట ముగిసింది?.. తయారీ రంగంలో దూసుకుపోతున్న భారత్



**న్యూఢిల్లీ,:** తయారీ రంగంలో గొప్పగా చెప్పుకునే చైనా ఇప్పుడు ఇందులో చాలా వెనుకబడిపోయింది. ఒకవైపు చైనా ఆర్థిక వృద్ధి చాలా నెమ్మదిగా ఉండగా.. భారత్‌కు శుభవార్త అందింది. హెచ్ఎస్‌డీసీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. భారత్ యొక్క తయారీ రంగం అక్టోబర్‌లో విస్తరించింది. ఈ విషయంలో భారత్ చైనాను అధికమించిందని నివేదిక తెలిపింది. ఈ పెరుగుదలకు కారణం విదేశాల్లో భారత్ వస్తువులకు డిమాండ్ పెరిగింది. భారతదేశం ప్రపంచంలోని అనేక దేశాల నుంచి కొత్త ఆర్డర్‌లను అందుకోవడమే కాకుండా అమ్మకాలు కూడా పెరిగాయి. దీంతో అక్టోబర్‌లో ఉద్యోగాల సంఖ్య కూడా పెరిగింది. అక్టోబర్‌లో భారతదేశం ఆసియా, యూరప్, లాటిన్ అమెరికా, అమెరికా నుంచి మరిన్ని ఆర్డర్‌లను పొందింది. దీని కారణంగా తయారీ రంగం విజృంభించింది.

## భారత్ పురోగతి?

అక్టోబర్‌లో ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 57.5 పాయింట్లకు పెరిగింది. ఇది సెప్టెంబర్‌లో 56.5 పాయింట్లు గా ఉండేది. పెరుగుతున్న పీఎమ్ఐ ఆపరేటింగ్ పరిస్థితులు గణనీయంగా మెరుగుపడుతున్నాయని హెచ్ఎస్‌డీసీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరోవైపు చైనా పీఎంఐ 50.30 పాయింట్లుగా ఉంది. అయితే.. అక్టోబర్‌లో చైనా పీఎమ్ఐలో కొంత పెరుగుదల కనిపించింది. కానీ టోటల్ పాయింట్లలో భారత్ కంటే వెనుకబడి ఉంది.

## భారతదేశంలో తయారయ్యే వస్తువులకు డిమాండ్ ..

ఇటీవలి కాలంలో భారతదేశంలో తయారైన వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. చాలా విదేశీ కంపెనీలు భారీ సంఖ్యలో ఆర్డర్లను బుక్ చేసుకున్నాయి. ప్రస్తుత దశలో ఆర్డర్‌ల సంఖ్య గత 20 ఏళ్లలో వచ్చిన ఆర్డర్‌ల సగటు సంఖ్యను మించిపోయింది. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, విజయవంతమైన మార్కెటింగ్ వస్తువుల అమ్మకాలను పెంచడంలో సహాయపడిందని నివేదిక పేర్కొంది.

## ఉద్యోగుల సంఖ్య పెరుగుదల

డిమాండ్ పెరగడంతో ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగింది. అంటే ఉపాధి అవకాశాలు పెరిగాయి. తాజా డేటా ప్రకారం.. తయారీదారులు అక్టోబర్‌లో అదనపు ఉద్యోగులను నియమించుకున్నారు. ఈ సంఖ్య సెప్టెంబరులో కొత్తగా తీసుకున్న ఉద్యోగుల కంటే ఎక్కువ. అక్టోబర్ డేటా సేకరణ దాదాపు 20 ఏళ్లలో అత్యధికం. భవిష్యత్ ఉత్పత్తి వాల్యూమ్‌ల గురించి భారతీయ తయారీదారులు మరింత ఆశాజనకంగా మారారని హెచ్ఎస్‌బీసీ నివేదిక పేర్కొంది.

# మాజీ సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులపై సీఎం స్పందించాలి



**హైదరాబాద్, :** మాజీ సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలి అని డిమాండ్ చేశారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు. సర్పంచుల సంఘం పలు నెలలుగా పోరాడుతూ ఉన్న పెండింగ్ బిల్లుల మంజూరుపై ప్రెస్ ద్వారా స్పందిస్తూ, వారు చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పోలీసులు వ్యతిరేకంగా స్పందించి, అనేక ప్రాంతాలలో మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఈ అరెస్టులపై రఘునందన్ రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం దారుణమని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇంతకుముందు వారు ఉపాధి కూలీలుగా మారడం, మరికొంత మంది ముంబయికి వెలసి ఉండాల్సి వచ్చిందని ఆయన విమర్శించారు. సర్పంచులు ప్రాముఖ్యమైన ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తున్నప్పటికీ, వారి హక్కులు కాపాడటం లేదని ఆరోపించారు. పలు నెలలుగా పెండింగ్ బిల్లుల విడుదల కోసం పోరాడుతున్న సర్పంచులకు సహాయం చేయకుండా, అలా అరెస్టు చేయడం న్యాయంగా సరైనదేమీ కాదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం పై జోక్యం చేసుకుని, వారం రోజుల్లో పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

# సర్కారు 'సంతాన' నినాదాలు



ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు, స్టాలిన్ ఇటీవల చేసిన తప్పుడు వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించాయి. ఇద్దరు పిల్లలతో సరిపెట్టుకోవాలన్న కుటుంబ సంక్షేమ పథకానికి సంబంధించి సుదీర్ఘకాల జాతీయ ఏకాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు వాస్తవానికి పెద్ద కుటుంబాలను, బహు సంతానాన్ని సమర్థిస్తున్నారు. చెన్నైలోని సామూహిక వివాహ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ 'మనకు 16 మంది పిల్లలు ఉండాలని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది' అని ప్రకటించడం చర్చనీయాంశం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ సంతానవంతులైతేనే అర్హులన్న నిబంధనతో చట్టం తీసుకు రావలసి ఉందని చంద్రబాబు బాహాటంగా సమర్థించడం కూడా వివాదమవుతోంది. చంద్రబాబు ప్రకటన తరువాతనే స్టాలిన్ కూడా అదే రీతిలో బహు సంతానానికి మద్దతు పలికారు. దేశంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు ఒకవైపు అవసరాలు తీర్చవలసి ఉండగా, మరోవైపు అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి తులనాత్మకంగా వ్యవహరించవలసిన పరిస్థితుల్లో ఆయా ప్రకటనలు ప్రారంభంలో దారుణమైన, ఇబ్బందికరమైన వాతావరణంతోపాటు ప్రాంతీయ సంకుచిత మనస్తత్వానికి దర్పణం పట్టాయి. మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేటు టిఎఫ్ఆర్) ను తగ్గించడానికి కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయి. ఆ రాష్ట్రాల్లో కోరుకున్న 2.1 స్థాయి కన్నా సంతాన రేటు ఎక్కువగానే ఉంది. ఆ రాష్ట్రాలు ప్రజారోగ్యం, విద్య, పోషకాహార స్థాయిల్లో తగిన వనరులను ఇంకా సమకూర్చుకోవలసి ఉంది. అప్పుడే సుస్థిర జనాభాకు తగిన సహాయం అందుతుంది. ఇది ఈ ప్రకటనల వెనుక ఉన్న వాస్తవ ప్రేరణలకు మనలను తీసుకు వస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి మూడు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. కేంద్ర అధికార విభజనలో కానీ, నిధుల కేటాయింపులో కానీ ఉత్తరాది రాష్ట్రాలకు, వాటి జనాభా ప్రకారం ఎక్కువ సింహభాగం దక్కడం మొదటి కారణం. జనాభా గణన తరువాత నియోజక వర్గాల పునర్విభజన జరిగితే పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సీట్లు లభించే అవకాశం ఏర్పడడం రెండో కారణం. వయోవృద్ధుల జనాభా విషయంలో ఉత్తరాది రాష్ట్రాల్లో అసమతుల్యత కనిపించడం మూడో కారణం. రాజకీయంగా ఆధిపత్యం కలిగిన ఉత్తరాది గురించి ఉన్న భయాలు వెంటాడుతున్నాయి. పార్లమెంట్‌లో ఉత్తరాది ప్రాతినిధ్యం బాగా ఉన్నప్పటికీ, గత 77 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాది కన్నా చాలా వేగంగా అభివృద్ధి చెందాయి. ఈ విషయంలో దక్షిణాది పురోగతికి సంబంధించి ఉత్తరాది వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు కృతజ్ఞతలు చెప్పాల్సి ఉంటుంది. వృద్ధ జనాభా పెరుగుతుండటంపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందడానికి రూఢిగా సమాధానం చెప్పాలంటే ఎక్కువ మంది సంతానాన్ని పొందడంపై ఆధారపడి లేదు. ఉత్తరాది నుంచి వచ్చే వలస కార్మికులకు దక్షిణాది రాష్ట్రాలు వసతి కల్పించడం పైనే అసలు సమస్య ఆధారపడి ఉంది. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించే పనిలో 16 వ ఫైనాన్స్ కమిషన్ నిమగ్నమై ఉంది. దీని సిద్ధాంతం 2026 ఏప్రిల్ నుంచి అమలు లోకి రావచ్చు. ప్రస్తుత 15వ ఫైనాన్స్ కమిషన్ సూత్రం జనాభా పనితీరుకు సంబంధించి 12.5 శాతం వెయిటేజీ, జనాభా, ఏరియా విస్తీర్ణంపై చెరో 15 శాతం వంతున వెయిటేజీ, ఆదాయం తేడాల బట్టి 45% వెయిటేజీని పరిగణనలోకి తీసుకోవాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య పన్నుల నికర ఆదాయ పంపిణీ సరిగ్గా లేదన్న ఆరోపణలు గత కొంతకాలంగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నుంచి దక్కుతున్నది కేవలం 2.5 శాతమే. అయినప్పటికీ జనాభా, ఏరియా, ఆదాయ వ్యత్యాసం ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలకు కోత విధించాలని కేంద్రం యోచిస్తోంది. ఇది వెనుకబడిన రాష్ట్రాలకు రాయితీ కానీ, ఆర్థిక నిర్వహణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలకు రివార్డు కానీ కాదు. 16వ ఫైనాన్స్ కమిషన్ ఈ అసమానతలను తక్షణం పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణ రాష్ట్రాల ఆందోళనలను కేంద్రం ఇప్పట్లో పరిష్కరిస్తుందన్న ఆశ కనిపించడం లేదు. అందుకనే 2026 నాటికి రాజ్యాంగ బద్ధంగా నిర్దేశించిన నియోజకవర్గ పునర్విభజన ప్రక్రియ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గిపోవడమే కాక, నిధుల కేటాయింపులో కూడా తేడాలు వచ్చే అవకాశం కలుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. ఇందులో విపరీత పరిణామాలకు దారి తీయకుండా నియంత్రించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

# సోలార్ పవర్ డైరెక్టుగా స్పేస్ నుంచే

కరెంటు లేనిదే కాసేపైనా ఉండలేం.. మరి కరెంటు ఉత్పత్తి చేయాలంటే.. ఎన్నో తిప్పలు. నానాటికీ బొగ్గు కరువై థర్మల్ విద్యుత్ ఆగిపోయే పరిస్థితి. నదుల్లో నీళ్లు పారినంత సేపే జల విద్యుత్ వస్తే.. సౌర విద్యుత్ పగటి పూట మాత్రమే ఉంటుంది. కానీ భవిష్యత్తులో 24 గంటలూ సౌర విద్యుత్ పొందగలిగేందుకు బాటలు పడుతున్నాయి. పర్యావరణానికి నష్టం లేకుండా, ఇటు 24 గంటలూ కరెంటు అందించేందుకు.. అందమైన ఐస్‌ల్యాండ్ దేశం రెడీ అవుతోంది. అదెలాగో తెలుసుకుందామా..


## ఆకాశంలోనే అడ్డా వేసి..

భూమ్మీద అయితే పగటి పూట మాత్రమే సౌర విద్యుత్ ఉత్పత్తి సాధ్యం. అందులోనూ ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్య కిరణాల ధాటి తక్కువగా ఉండటం వల్ల తక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆకాశం మేఘావృతమై ఉన్నా, సోలార్ ప్యానెల్స్ దుమ్ముపట్టినా ఇదే పరిస్థితి. దీనికి ప్రత్యామ్నాయంగా.. నేరుగా ఆకాశంలోనే ఉపగ్రహాల్లా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. దానివల్ల 24 గంటలూ సూర్య కిరణాలు పూర్తి స్థాయిలో ప్రసరిస్తాయి. దుమ్ము పట్టడం వంటి సమస్యేదీ ఉండదు. వచ్చిన చిక్కు ఏమిటంటే.. అక్కడ ఉత్పత్తి అయిన కరెంటును భూమ్మీదికి తేవడం ఎలాగనేదే!

1. స్పేస్‌లోని సోలార్ ప్యానళ్లపై సూర్య కిరణాలు పడతాయి.
2. వాటితో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను రేడియో వేవ్స్‌గా మార్చి భూమి మీదకు పంపుతారు.
3. భూమిపై గ్రౌండ్ స్టేషన్ రేడియో వేవ్స్‌ను తిరిగి విద్యుత్‌గా మార్చి ఇళ్లకు సరఫరా చేస్తుంది.

## రేడియో తరంగాల రూపంలో పంపుతూ..

ఆకాశంలో ఏర్పాటు చేసే ప్యానల్స్ వద్ద ఉత్పత్తి అయిన కరెంటును భూమ్మీదకు తెచ్చే టెక్నాలజీని కూడా శాస్త్రవేత్తలు ఇప్పటికే రూపొందించారు. ఆ కరెంటును నిర్ణీత ఫ్రీక్వెన్సీలో రేడియో తరంగాలుగా మార్చి.. భూమ్మీద ఎంపిక చేసిన ప్రదేశంలో కేంద్రీకృతమయ్యేలా ప్రసారం చేస్తారు. ఇక్కడ ఏర్పాటు చేసే ప్రత్యేక యాంటెన్నాలు, పరికరాలు వాటిని గ్రహించి.. తిరిగి కరెంటుగా మారుస్తాయి. ఈ కరెంటును ఇళ్లకు, ఇతర అవసరాలకు ప్రసారం చేస్తారు. ఇటీవలే 'కాల్‌టెక్' అనే సంస్థ అంతరిక్షం నుంచి రేడియో తరంగాల రూపంలో పంపిన విద్యుత్‌ను భూమ్మీద ఒడిసిపట్టి.. తిరిగి విద్యుత్‌గా మార్చగలిగింది కూడా. అది ప్రయోగాత్మక పరిశీలన కాబట్టి కొన్ని మిల్లీవాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి చేశారు. ఇప్పుడు ఐస్‌ల్యాండ్‌లో పూర్తిస్థాయిలో మెగావాట్ల మేర విద్యుత్‌ను అంతరిక్షం నుంచి ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టు సిద్ధం చేస్తున్నారు.



## 'స్పేస్ సోలార్ విద్యుత్' లాభాలెన్నో..

24 గంటలూ సౌర విద్యుత్ సరఫరాకు చాన్స్.. మిగతా పునరుత్పాదక వనరులతో పోలిస్తే తక్కువ ధర ఈ స్పేస్ సోలార్ విద్యుత్ వల్ల పెద్దగా కాలుష్యం ఉండదు. ఇళ్లకు మాత్రమేగాకుండా వాహనాలు, పరిశ్రమల్లోనూ ఈ విద్యుత్ వినియోగిస్తే.. శిలాజ ఇంధనాలతో వెలువడే కాలుష్యం ముప్పు తగ్గుతుంది. ఒకసారి వ్యవస్థలను ఏర్పాటు చేస్తే సుదీర్ఘకాలం పాటు వినియోగించుకోవచ్చు. ప్రకృతి విపత్తులు వంటివి సంభవించినప్పుడు త్వరగానే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించుకోవచ్చు.

## మూడు కంపెనీలు కలసి..

యూకేకు చెందిన స్పేస్ సోలార్ సంస్థ, ఐస్‌ల్యాండ్‌కు చెందిన రేక్జావిక్ ఎనర్జీ కంపెనీ, ఐస్‌ల్యాండిక్ సస్టెయినబిలిటీ ఇనీయేటివ్ ట్రాన్సిషన్ ల్యాబ్స్ సంస్థలతో కలసి.. అంతరిక్ష సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తొలుత 2030 సంవత్సరం నాటికి.. 30 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. సుమారు 3వేల ఇళ్లకు ఆ విద్యుత్‌ను సరఫరా చేయాలని భావిస్తున్నారు.

## భవిష్యత్తులో గిగావాట్ల స్థాయిలో..

స్పేస్ సోలార్ సంస్థ భవిష్యత్తులో భారీ స్థాయిలో 'స్పేస్ విద్యుత్'ను ఉత్పత్తి చేసేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం 'కాస్సియోపియా' పేరిట ప్రాజెక్టును చేపట్టనుంది. భారీ సోలార్ ప్యానళ్లతో కూడి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి.. ఒక నెట్‌వర్క్‌గా రూపొందించాలని.. దాని నుంచి 2036 నాటికి గిగావాట్ల కొద్దీ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసింది. "స్పేస్ సోలార్ ప్రాజెక్టు వల్ల తక్కువ ధరకే 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు వీలుంటుంది. దీనిపై రేక్జావిక్ ఎనర్జీ సంస్థతో కలసి ముందుకు వెళ్తున్నాం. సుస్థిర భవిష్యత్తుకు ఇది బాటలు వేస్తుంది.." అని స్పేస్ సోలార్ సంస్థ కో-సీఈవో మార్టిన్ సోల్టూ పేర్కొన్నారు.

## ఏర్పాటు, వాడకంలో ఇబ్బందులూ ఉన్నాయి?


అంతరిక్షంలో ఉపగ్రహాలు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చాలా వ్యయంతో కూడుకున్నది. అంతరిక్షం నుంచి పంపే రేడియో వేవ్‌ల వల్ల మనుషులు, ఇతర జీవజాలంపై, వాతావరణంపై పడే ప్రభావం ఏమిటన్నది పూర్తిగా తేలాల్సి ఉంది. ప్రస్తుతమున్న టెక్నాలజీలతో ట్రాన్స్‌మిట్ అయ్యే కరెంటు తక్కువ. ఇది గణనీయంగా పెరగాల్సి ఉంది. ఆకాశం మేఘావృతమై ఉన్నప్పుడు రేడియో వేవ్‌ల ప్రసారం ఎలా ఉంటుందన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. రేడియో తరంగాలు గ్రౌండ్ స్టేషన్‌పైనే కాకుండా.. ఇతర ప్రాంతాలపైకి ఫోకస్ అయితే ప్రమాదాలు జరగవచ్చనే ఆందోళన ఉంది.

# అల లండను పురములో.. పుట్టగానే తారుమారు.. ఐదు దశాబ్దాల తర్వాత వెలుగులోకి!

సగం జీవితం అయిపోయాక.. పెరిగిన ఇల్లే గాక పెంచిన తల్లిదండ్రులు.. తోబుట్టువులు.. ఎవరూ తనవారు కారని తెలిస్తే? ఇప్పటిదాకా ఏర్పరుచుకున్న బంధాలన్నీ అబద్ధమేనని అర్థమైతే? ఊహించడానికే కష్టంగా ఉంది కదూ! లండన్‌లో ఇద్దరు మహిళలకు అచ్చం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఎందుకంటే వారిద్దరూ పసికందులుగా ఉన్నప్పుడే తారుమారయ్యారు. అల వైకుంఠపురం సినిమాను తలపించే ఈ ఉదంతం లండన్లో టాకాఫ్ ద టౌన్‌గా మారిందిప్పుడు.

## డీఎన్ఏ కిట్‌తో...

2021 క్రిస్మస్. లండన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్‌కు చెందిన టోనీకి మిత్రులు డీఎన్ఏ హోమ్ టెస్టింగ్ కిట్ కానుకగా ఇచ్చారు. దాంతో పనేముంది లెమ్మని పక్కకు పడేశాడు. రెండు నెలల తర్వాత ఫిబ్రవరిలో కిట్ కంటపడింది. సెలవు రోజు కావడంతో టైం పాస్ కోసం తన శాంపిల్‌ను డీఎన్ఏ టెస్ట్‌కు పంపాడు. తర్వాతి ఆదివారం సాయంత్రం తల్లి జోన్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా రిజల్ట్ మెయిల్ వచ్చింది. తన తల్లి కుటుంబం ఐర్లాండ్‌లో ఎక్కడి నుంచి వచ్చిందో దాని ఆధాంరగా గుర్తించగలిగాడు. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ తన చెల్లెలి పేరు చూసి షాకయ్యాడు. తన చెల్లెలు జెస్సికాకు బదులు క్లెయిర్ అనే పేరును సోదరిగా పేర్కొన్నారు. తామిద్దరి డీఎన్ఏలు పూర్తిగా సరిపోలడమే అందుకు కారణం. జెస్సికా తమకు ముగ్గురు అన్నదమ్ముళ్ల తర్వాత పుట్టిన ఏకైక అమ్మాయి. అలాంటిది తను అసలైన చెల్లె కాదని డీఎన్ఏ టెస్టు పేర్కొనడం టోనీని కలవరపరిచింది. ఏమైనా 80 ఏళ్ల తల్లికి ఈ విషయం చెప్పి ఆందోళనకు గురి చేయొద్దనుకున్నాడు. మర్నాడే క్లెయిర్‌ను సంప్రదించాడు. డీఎన్ఏ పరీక్ష రిజల్టు గురించి వివరించాడు. "అది పొరపాటని అనుకుంటున్నా. నువ్వేమైనా తెలుసుకోగలవా?' అంటూ మెసేజ్ చేశాడు. దాంతో తను కూడా షాకైంది. ఎందుకంటే క్లెయిర్‌కు రెండేళ్ల క్రితమే ఆమె కొడుకు డీఎన్ఏ కిట్‌ను బర్త్‌డే గిఫ్ట్‌గా ఇచ్చాడు. పరీక్ష చేయించుకుంటే తల్లిదండ్రులతో తన డీఎన్ఏ అస్సలు పోలలేదు. ఈ వివరాలన్నీ టోనీతో పంచుకుందామె. ఆ క్రమంలో, జెస్సికా పుట్టిన ఆస్పత్రిలోనే క్లెయిర్ కూడా పుట్టిందని తేలింది.



## ఏం జరిగిందంటే...

జోన్ 1967లో నాలుగో కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. నవజాత శిశువును ఆమె కాసేపు ముద్దులాడాక సిబ్బంది పిల్లల గదిలోకి తీసుకెళ్లారు. అర్ధరాత్రి దాటాక మరో మహిళకు పుట్టిన పాపను కూడా పిల్లల వార్డుకు తీసుకెళ్లారు. అక్కడ ఇద్దరూ తారుమారయ్యారు. జోన్‌కు పుట్టిన క్లెయిర్ మరో మహిళ పొత్తిళ్లలోకి, ఆమెకు పుట్టిన జెస్సికా జోన్ చెంతకు చేరారు. పాపాయి జుత్తు రంగు నల్లగా ఉండటంతో అనుమానించినా, ముగ్గురు కొడుకుల తరువాత పుట్టిన కూతురు కావడంతో ఆ సంతోషంలో పెద్దగా పట్టించుకోలేదు.

## ఇద్దరూ నా కూతుళ్లే

ఆస్పత్రిలో తనకు తెలిసిన ఈ నిజాలను క్లెయిర్‌తో పంచుకున్నాడు టోనీ. ఆమె మర్నాడే వెళ్లి తన అసలు తల్లి జోన్‌ను, కుటుంబాన్ని కలిసింది. క్లెయిర్ రోజూ ఆ ప్రాంతం మీదుగానే ఆఫీసుకు వెళ్తుంటుంది. ఇన్నేళ్లుగా తన అసలు తల్లి అదే రూట్లో తనకు తెలియకుండా ఉంటోందని తెలుసుకుని భావోద్వేగానికి గురైంది. తన క్లెయిర్ భర్తకు, పిల్లలకు విషయం చెప్పింది. క్లెయిర్, జెస్సికా ఇద్దరూ తన కూతుళ్లేనని జోన్ చెప్పుకొచ్చింది. జెస్సికా అసలు ఏడాది ముందే మరణించింది.

## న్యాయపరమైన చిక్కులు..

తారుమారు కారణంగా క్లెయిర్, జెస్సికా పుట్టిన రోజులు మారిపోయాయి. దాంతో బర్త్ సర్టిఫికెట్ మొదలుకుని పాస్‌పోర్ట్ దాకా అన్నీ మార్చాల్సిన అవసరం వచ్చింది. ఈ నిర్వాకంపై జాతీయ ఆరోగ్య ట్రస్టు (ఎన్‌హెచ్ఎస్)కు టోనీ ఘాటుగా లేఖ రాశాడు. తప్పు ఒప్పుకున్న ట్రస్టు, వారిద్దరికీ పరిహారం ఇస్తామని ప్రకటించింది!